REGD. NO. A. 40 విడి ప్రతి 0-3-0 శుక్రవారం 18-3-60

ప్రియుని ప్రాణానికీ, పతి జీవితానికీ ముప్పుదెచ్చిన సతి సిల్వియా ప్రేమ!

జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామా నాయుడు

సంపుటి 32 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 12

అహూజా హత్యానేరంలో కమాండరు నానావతికి యావజ్జీవ శిక్ష

శిక్షను తాత్కాలికంగా నిలుపుదలజేస్తూ బొంబయి గవర్నరు ఉత్తర్వు-దేశంలో తీవ్ర విమర్శలు

బొంబయివ్యాపారి, శ్రీమంతుడు అయిన ప్రేమ్ భగవాన్‌దాస్ అహూజా హత్యానేరం విచారణ దేశమంతా విశేష ప్రచారాన్ని పొందింది. ఈ విచారణపట్ల పాఠకులు అత్యంత ఆసక్తిని ప్రదర్శించారు.

ఇందులో నిందితుడు భారత నౌకాదళ వున్నతోద్యోగి కమాండరు కె. యం. నానావతి. తనభార్య సిల్వియా అహూజాతో అక్రమ సంబంధం కలిగివున్నదని తెలిసి, నానావతి అహూజాను 1959 ఏప్రిల్ 27 తేది సాయంకాలం అతని (అహూజా) యింటిలో సర్వీస్ రివాల్వరుతో కాల్చి చంపినాడని ఆరోపణ.

సిల్వియా బ్రిటిష్‌వనిత. కమాండరు నానావతిని 1949 జులైలో ఇంగ్లండులో వివాహం చేసుకున్నది. వీరికి ముగ్గురుబిడ్డలు.

ఈ హత్యానేరాన్ని బొంబయి సెషన్సుజడ్జి విచారించి, జ్యూరీలలో అత్యధిక భాగం భిన్నాభిప్రాయం వెలిబుచ్చినందున హైకోర్టు విచారణకు పంపారు. యిద్దరు జడ్జీలతో కూడిన హైకోర్టుబెంచి విచారణజేసి, కమాండరు నానావతి అహూజాను బుద్ధిపూర్వకంగా హత్యజేశాడని అభిప్రాయపడుతూ, నానావతికి యావజ్జీవ కఠినశిక్ష విధించింది. నానావతి సుప్రీంకోర్టులో అప్పీలు జేసుకునేవరకు హైకోర్టు విధించిన శిక్ష అమలు జరుగకుండా తాత్కాలికంగా నిలుపుదలజేస్తూ, రాజ్యాంగరీత్యా తనకున్న విశేషాధికారాన్ని వుపయోగిస్తూ, బొంబయి గవర్నరు శ్రీ శ్రీప్రకాశ వుత్తరువు జేశారు. సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోవడానికి కమాండరు నానావతి కోరిన అనుమతిని హైకోర్టు నిరాకరించింది.

అహూజా హత్యానేరం సెషన్సుకోర్టులో విచారణ జరుగుతున్నపుడు బొంబయిలో విశేష సంచలనాన్ని కల్గించింది. విచారణ జరిగినన్నిరోజులు కోర్టుహాలు, ఆవరణం, ఆ ప్రదేశమంతా వేలాది జనంతో కిటకిటలాడిపోయింది.

ఈ దృశ్యాన్ని బొంబయి వారపత్రిక 'బ్లిట్జ్' యీ విధంగా వర్ణించింది— నానావతి సుందర విగ్రహాన్ని చూచి అసంఖ్యాకులైన కాలేజి విద్యార్థినులు తమ హృదయాలను అతనికి అప్పజెప్పేవారు. కొందరు అతనిని చూచిన తర్వాత మూర్ఛిల్లేవారు. కొందరు నూరురూపాయల నోట్లకు లిప్‌స్టిక్‌పూసి పంపేవారట. కొందరు సుందరాంగనలు అతను విడాకులు పొందుతాడనే వుద్దేశ్యంతో — అతనిని వివాహమాడుటకు తమ సంసిద్ధతను తెలియజేశారు.

ఈ హత్యానేరం విచారణను సంక్షిప్తంగా యిస్తున్నాము.

—వివరాలు 12 వ పేజీలో

హైదరాబాదు లేఖ

● గోరాగారి పార్టీరహిత ప్రజాస్వామ్యం ఆంధ్రలో దాదాపు ఆచరణకొచ్చినట్లే!
● శ్రీ సంజీవయ్యకు శ్రీ సుందరయ్య హామీ
● రెండు ప్రధాన సమస్యలపై విభేదాలు

ఈసారి శాసనసభ బడ్జెటు సమావేశంలో తినుతమశాఖల పద్దులపై ప్రసంగిస్తూ మంత్రులు కొత్తధోరణి అనుసరిస్తున్నారు. ముఖ్యమంత్రి సంజీవయ్యగారు, ప్రణాళికమంత్రి పిడతల రంగారెడ్డిగారు ఈ విషయంలో తమ సహచరులకు ఒరవడి పెట్టారేమోననిపిస్తున్నది.

ముఖ్యమంత్రిగారు గవర్నరు, మంత్రులు వారి కార్యాలయాలు శాఖలపద్దుపై ఖర్చుకు మంజూరీకోరినప్పుడు సభ్యులు చాలా తీవ్రమైన విమర్శలు చేశారు. కాని సమాధానమిస్తున్నప్పుడు సంజీవయ్యగారు ఎంతో సహనభావం ప్రకటించారు. అంతకుముందు ఆర్థికమంత్రి బడ్జెట్‌పై జరిగిన సాధారణ చర్చకు సమాధానమిస్తూ కమ్యూనిస్టు, స్వతంత్ర ప్రతిపక్షాలపై విమర్శలు చేసి ప్రతివిమర్శలకు గురిఅయినారు. పిడతల రంగారెడ్డిగారు తమ 20 పేజీల ప్రసంగంలో మూడు పేజీలు తమశాఖపైవున్న విమర్శను ఉదహరించడానికి వుపయోగించారు. చర్చజరిగిన తరువాత ఇచ్చిన గంటంబావు సమాధానంలో ప్రతిపక్షాలవారు చేసిన విమర్శలన్నింటిని అంగీకరించారు. వారుచేసిన ఆలోచనల విషయంలో పరిశీలనచేసి తగుచర్య తీసుకుంటామన్నారు. ఈ ధోరణిమాని ప్రతిపక్ష ఉపనాయకుడు రావి నారాయణరెడ్డిగారికి ఏమిచేయాలో తోచక కాబోలు తమపక్షం తరఫున పంపిన కోత తీర్మానాలన్నింటిని ఉపసంహరించుకున్నారు. స్వతంత్రపార్టీ వారు కూడా అంతేచేశారు. కల్లూరి చంద్రమౌళిగారు సహకారశాఖపద్దుపై కోటాయింపు కోరుతూ చేసిన ప్రసంగం ప్రారంభంలోనే సహకార సంస్థలలో ప్రస్తుతం వున్నలొసుగులు, సహకారశాఖలో అసమర్థత, రాజకీయ కారణాలవల్ల పనిసక్రమంగా చేయలేకపోవడాన్ని, సహకారచట్టంలో వున్నలోపాలను పేర్కొన్నారు. సహకార వ్యవహారాలను గురించి స్వతంత్రపార్టీ నాయకుడు రాజగో-

పాలనాయుడుగారు చేసిన ఘాటైన విమర్శ విగా, ప్రతిపక్షాల మిగతా విమర్శలన్నింటిని ఆయన అంగీకరించారు. దీని ఫలితంగా ఒక్క కోత తీర్మానంపైనే ప్రతిపక్షాలవారు వోట్లలెక్కింపు కావాలని పట్టుబట్టారు.

అల్లూరి, పట్టాభిరామారావుగారిలు కూడా ఈ ధోరణే అవలంబిస్తే గోపరాజు రామచంద్రరావుగారు కాంక్షిస్తున్న పార్టీరహిత ప్రజాస్వామ్యం ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు ఆచరణలో వచ్చినట్లే భావించవలసి వుంటుంది.

★

పత్రికలలో వెలువడని మరోవార్త కూడా ఈ సందర్భంలో గమనించదగివుంది: ఈ మధ్య ఆంధ్రప్రదేశ్ శాసనసభా ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, ముఖ్యమంత్రి సంజీవయ్యగారిని కలుసుకొని, ప్రథమ హరిజన ముఖ్యమంత్రిని ఎన్నుకునే అవకాశం మన రాష్ట్రానికి లభించినందుకు హర్షాన్ని ప్రకటించారట. సంజీవయ్యగారిని అభినందించిన తరువాత, పేదలనుంచి వచ్చిన సంజీవయ్యగారు పేదలబాగుకోసం కృషి చేయాలనీ, ముఖ్యంగా భూమిహీనులైన వారికి ప్రభుత్వపు 40 లక్షల బంజరుభూముల నిచ్చి వారికి వ్యవసాయదారులుగా శాశ్వతంగా పొందాలనీ, పేదలకుసహాయంచేసే ఇలాంటి ఏ ఇతర కార్యక్రమం సంజీవయ్య మంత్రివర్గం తలపెట్టినప్పటికీ, ప్రతిపక్ష సహకారం సంపూర్ణంగా వుంటుందనీ విశ్వాసం కలిగించినట్లు తెలుస్తున్నది.

★

డాక్టరు చెన్నారెడ్డి ప్రభృతులు కాంగ్రెసులోనికి తిరిగివచ్చినప్పటికీ దానిప్రభావం ఇటీవల రాజాజీ రాష్ట్రంలో పుత్తూరుజిల్లాల్లో చేసిన పర్యటనలపై అంతగా పడకపోవడం, పైగా కొన్ని కొన్ని కేంద్రాలలో, ప్రాంతాలలో స్వతంత్రపార్టీ బలపడుతూ వుండడం,

—కొరవ 7 వ పేజీలో

జమీన్ రైతు

శార్వరి ఉగాది సంచిక

28-3-60 తేది వెలువడుతుంది

ప్రముఖుల వ్యాసాలు - ప్రత్యేక చిత్రాలు - వ్యంగ్య చిత్రాలు - రాజకీయ - సాహిత్య సవిమర్శక సమీక్షలతో - ఆకర్షణీయంగా వుంటుంది

ప్రకటనదారులకు తమ వ్యాపారాభివృద్ధికి మంచి అవకాశం

పెండ్లికట్నం రూ 40 లు

ప్రజాసేవకుడు శ్రీ ఎస్. వి. కేశవయ్య గారి కుమార్తె సౌభాగ్యవతి స్వరాజ్యకుమారికి: శ్రీ బి. శ్రీనివాసులుకు 6 తేది నెల్లూరులో జరిగిన వివాహ సందర్భంలో రూ. 10/- లు.

• • •

ఆత్మకూరు తా॥ నాపూరు వాస్తవ్యుడు ఖద్దరుకట్టే కాంగ్రెసు సేవకుడు శ్రీ చింతలపల్లి చెన్నకృష్ణయ్యగారి కుమారుడు శ్రీ రఘురామయ్య, బి. ఎస్‌సి., బి. ఇడి. కి; మర్రిపాడు శ్రీ దేవరకొండ సాంబశివయ్య కుమార్తె సౌభాగ్యవతి సుబ్బులక్ష్మికి 6 తేదిన మర్రిపాడులో జరిగిన వివాహాన్ని పురస్కరించుకొని వరునికట్నంగా రూ. 10/- లు.

• • •

కోటపల్లిగూడూరు శ్రీ అంచల రామయ్య గారు తన సోదరులు శ్రీ వేణుగోపాలు, కృష్ణస్వామి గార్లకు - ప్రభావతి, కామేశ్వరి గార్లనిచ్చి 6, 11 తేదులందు నెల్లూరు, ఈదూరులలో జరిపిన వివాహముల పురస్కరించుకొని అభిమానముతో రూ. 10/- లు.

• • •

నెల్లూరు వర్తకులపేట శ్రీ గూడూరు వెంకటసుబ్బారెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి సుగుణకు - నెల్లూరు కాపువీధి వాస్తవ్యులు శ్రీ పులిమి బాబారెడ్డిగారి సోదరుడు ఆయుష్మంతుడు దశరథరామరెడ్డికి 11 తేది నెల్లూరులో జరిగిన వివాహ సందర్భంలో వధువు కట్నంగా రూ. 10/- లు.

జమీన్‌రైతుకు విరాళముగా పంపి సాయపడి నందుకు కృతజ్ఞులము.

వధూవరులకు భగవంతుడు ఆయురారోగ్యైశ్వర్యములు ప్రసాదించుగాక!

—సం. జ. రై.

జమీన్‌రైతు

శ్రీ వికారి, ఫాల్గుణ బహుళ పంచమి

18–3–1960 - శుక్రవారం

కావలి - కనుపూరు కాల్వలు

కనుపూరు కాల్వను ద్వితీయప్రణాళికలో చేర్చి, జరుగుతున్న సంవత్సరానికి 1 లక్ష 75 వేలు; 1960–61 సంవత్సరానికి 5 లక్షల రూపాయలు మంజూరుచేశామని ఇరిగేషనుమంత్రి శ్రీ అల్లూరు సత్యనారాయణరాజుగారు శాసనసభలో వెల్లడించారు.

అంతేగాక కావలి – కనుపూరు ప్రణాళిక నుండి, కనుపూరును విడదీయవలసి వచ్చిన కారణాలనుగూడా శ్రీ సత్యనారాయణరాజుగారు వివరించారు. మూడవ ప్రణాళిక ముసాయిదాలో కావలి – కనుపూరు కాల్వలు రెంటికి 50 లక్షల వంతున కేటాయించామని గూడా వారు చెప్పారు.

కనుపూరుకాల్వను రెండవ ప్రణాళికలో చేర్చి, ప్రాథమిక ఖర్చులకు కొంత కేటాయించినట్లు యిదివరకే అందరికీ తెలుసు. పరిశీలనకు, ప్లాను అర్విజిసనుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పరచడం; ఫిబ్రవరి 22 తేది ఉద్యోగుల గృహనిర్మాణానికి శంకుస్థాపన జరిగి, పనులు సాగుతుండడంగూడా తెలిసిన విషయమే. కాని ఇటీవల కావలికాల్వ రానిదే కనుపూరుకాల్వ రాదనే అపోహ ఒకటి ప్రజలలో ఏర్పడింది. శాసనసభలో మంత్రి శ్రీ సత్యనారాయణరాజుగారి ప్రకటన యీ విషయంలోవున్న అనుమానాలను, అపోహలను తొలగించి వేయగలదు. కనుపూరు కాల్వవిషయంలో "అవును—కాదు" అనే వివాదానికి ఆస్కారం లేకుండా పోయినందుకు సంతోషిస్తున్నాము.

శ్రీ సత్యనారాయణరాజుగారి ప్రకటనలో సంతోషించదగిన మరొక అంశం కావలి కాల్వనుగూడా మూడవ ప్రణాళికలో చేర్చామనేది. కనుపూరు కాల్వక్రింద ప్రదేశం ఎంత వెనుకబడినదో, అంతకంటె వెనుకబడినది కావలితాలూకా. అందువల్లనే ఆ స్కీమునుండి కనుపూరుకాల్వను వేరుజేసినప్పుడు ఆ తాలూకా వాసులకే గాకుండ, స్థానికాభిమానాలకు దూరమైన వారికిగూడా కొంత బాధకలిగింది. కాని శ్రీ గోపాలరెడ్డిగారు కావలికాల్వ గూడా మూడవ ప్రణాళికలో చేరగలదనే ఆశాభావాన్ని అనాడే వ్యక్తంజేశారు. అందువల్ల కావలికాల్వగూడా తృతీయప్రణాళికలో తప్పక చేర్చబడగలదనే ధైర్యముండినది. కావలి రైతులుగూడా తమ కాల్వ మూడవ ప్రణాళికలో చేర్చబడితే చాలుననే అభిప్రాయంతో వుండినారు కాబట్టి, శ్రీ సత్యనారాయణరాజుగారి ప్రకటన వారికి సంతృప్తిని కల్గించగలదు.

కావలి కాల్వగూడా మూడవ ప్రణాళికలో చేర్చబడిందని అధికారయుతంగా ప్రకటించినందుకు; కనుపూరు కాల్వను విడదీసి తమకు అన్యాయం జేశారనే కావలి రైతాంగం అసంతృప్తిని, ఆవేదనను, ఆందోళనను తొలగించినందుకు ఆంధ్రప్రభుత్వానికి ధన్యవాదము లర్పిస్తున్నాము.

——

వార్తలు - వ్యాఖ్యలు

కాశ్మీరుసమస్య

ఇండియా – పాకిస్తాన్ సంబంధాలలో ఆశాజనకమైన పరిణామాలు కలుగుతూ, ఉభయదేశాల స్నేహసౌహార్దాలు పెంపొందడం హర్షించదగినవిషయం. కాశ్మీరుసమస్యా పరిష్కారానికి, ప్లెబిసైట్ ప్రతిపాదనకు ప్రత్యామ్నాయంగా ఏ మార్గం జరిగినా ఆలోచించుటకు పాకిస్తాన్ సంసిద్ధంగా వుందని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ మంజూర్ ఖాదిర్ ఒక సుభాషితాన్ని కరాచీలో వెదజల్లారు. అంతేకాదు శాధ్యమైనవారు పరిష్కారమార్గం సూచిస్తే, సంప్రతింపులు సాగిస్తామన్నారు. ఉభయ దేశాలు, విరోధభావంతో, ఎవరికివారు దేశరక్షణకు తమ శక్తియుక్తులను ధారపోస్తుంటే, రెండు దేశాలు బలహీనమై పోతాయనీ, యిది ఉభయదేశాల ప్రగతికి ప్రతిబంధకమనీ, ఈ ఉపఖాదంలో అంతరంగిక కల్లోలం పూర్వం విదేశీ దండయాత్రలకు కారణమైందని పాకిస్తాన్ విదేశాంగమంత్రి సత్యం పలికారు. ఈ సుభాషితాలు, పాకిస్తాన్ పాలకుల హృదయ పరివర్తనాన్ని సూచించేవైతే, నిజంగా పాకిస్తాన్ వైఖరిలో దీనిని గొప్ప మార్పుగానే భావించవలసి వుంటుంది. కాశ్మీరు సమస్య పరిష్కారంకానిదని సమస్య అని ఎవరూ భావించడంలేదు. గత పండ్రెండుసంవత్సరాలుగా అపరిష్కృతంగా వుండిన, ఇండియా–పాకిస్తానుల మధ్యగల సరిహద్దు వివాదం, ఆర్థిక వాణిజ్యసంబంధాలు, కాల్వ నీటి తగాదావంటి గడ్డుసమస్యలు యిచ్చిపుచ్చుకొనే ధోరణిలో పరిష్కారం కాగలిగినప్పుడు కాశ్మీరుసమస్యకూడ పరిష్కారం కాకుండాపోదు. మనస్సువుంటే మార్గాలు లేకపోలేదు. ఉభయదేశాలు యీ విషయమై సంప్రదింపులు కొనసాగించడం అవసరం.

ముస్లింలీగు పునరుద్ధరణ

ముస్లింలీగు రాజకీయాలను పునరుద్ధరించే ప్రయత్నం జరుగుతుండడం అత్యంత ప్రమాదకరమైన విషయం. శాసనసభలలో అల్పసంఖ్యాక మతవర్గాలకు ప్రాతినిధ్యంతో పేరుతో వివిధ రాష్ట్రాలలో ముస్లింలీగు పునరుద్ధరణకు కృషి జరుగుతున్నది. కేరళ రాష్ట్రంలో యిటీవల ముస్లింలీగుకు లభించిన గుర్తింపు కారణంగా, మాజీ ముస్లింలీగు నాయకులకు ధైర్యంవచ్చింది. ఉత్తరప్రదేశ్, మద్రాసు, పశ్చిమబెంగాలు, బీహారు, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో మాజీ ముస్లింలీగు నాయకులు రహస్య సమావేశాలు జరుపుతున్నారు. కమ్యూనిస్టుపార్టీ బలంగావున్న రాష్ట్రాలలో, కమ్యూనిస్టులతో పోరాడాలనే మిషతో, కాంగ్రెసు, ప్రజాసోషలిస్టుపార్టీలతో కలసి మెలసివున్నట్లు నటిస్తూ, భారత రాజకీయరంగంలో మరలా ముస్లింలీగు తన పూర్వస్థితిని పొందవలెనని. అన్ని రాష్ట్రాలలోని మాజీ ముస్లింలీగు కార్యకర్తలకు కేరళ ముస్లింలీగు నాయకులనుండి సర్క్యులర్లు వెళ్లినట్లు తెలుస్తున్నది. మద్రాసులో అఖిల భారత ముస్లిముల మహాసభ జరిపి, కార్యక్రమం రూపొందించాలనే ప్రయత్నాలు గూడ జరుగుతున్నవట! ముస్లింలీగు పునరుద్ధరణ, భారత రాజకీయరంగంలో, ముఖ్యంగా జనసంఘం బలంగావున్న ఉత్తరహిందూస్థానంలో ప్రమాదకర పరిస్థితుల్ని తెచ్చిపెట్టగలదు. మరలా దేశంలో, ఏదో ఒక మిష మీద, హిందూముస్లిం కల్లోలములు కలిగించే అవకాశాలు లేకపోలేదు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం, ఆయారాష్ట్ర ప్రభుత్వాలు ప్రమత్తతతో మెలగి, యీ కొత్త ప్రమాదాన్ని, మొగ్గలోనే త్రుంచివేయడం అవసరం.

చౌ-నెహ్రూ భేటీ

నెహ్రూ – చౌ ఎన్ లై సంప్రదింపులకు ఏప్రిల్ ఇరవైతేది సౌకర్యంగా వుంటుందని భారత ప్రధాని నిర్ణయించారు. ఇది పెకింగ్ ప్రభుత్వ స్వీకరణ పొందవలసి వుంది. కృశ్చేవ్ ముందుగానే చైనావారి అభిప్రాయాలను నెహ్రూకు తెలియజేశారని, అందువల్ల ఢిల్లీలో జరుగనున్న నెహ్రూ – చౌ ఎన్ లై సంప్రదింపులు సుఖాంతం కాగలవని రాజధాని రాజకీయ వర్గాల విశ్వాసం. సరిహద్దు వివాదం పరిష్కారం కుదరదని భావించి వుంటే చైనా ప్రధాని నెహ్రూ ఆహ్వానాన్ని అంగీకరించి యుండరు. తన ఢిల్లీ సందర్శనం, భారత రాజకీయరంగంలో కుచాను లేపిందనీ, ఢిల్లీలో తాను వ్యతిరేక ప్రదర్శనలను ఎదుర్కొనవలసివుంటుందని తెలిసికూడ, చౌ ఎన్ లై ఢిల్లీ సందర్శించ బోతున్నారంటే, నెహ్రూతో తన సంప్రతింపులు జయప్రదం కాగలవని చౌ ఎన్ లై దృఢవిశ్వాసమై వుండవచ్చు. వారు "యిచ్చిపుచ్చుకొనే" విధానం అనుసరిస్తారని ఢిల్లీ రాజకీయవర్గాల అభిప్రాయం. చౌ ఎన్ లై ఢిల్లీకి వచ్చినప్పుడు వారికి అమర్యాద జరగరాదని, పార్లమెంటు అఖిలపక్ష సంఘం కమిటీలో శ్రీ నెహ్రూ చేసిన హెచ్చరిక, ప్రజాసోషలిస్టుపార్టీ, జనసంఘం నాయకులు పాటించవలసివుంది. భారత – చైనాల మధ్య సంభాషణలు సుహృద్భావపూర్వకంగా జరగడానికి అనుకూలమైన వాతావరణం కలిగించడం అందరి కర్తవ్యం.

గుజరాత్ రాజధానికి గాంధీజీ పేరు

బొంబయి రాష్ట్రం నుండి విడిపోతున్న గుజరాత్‌కు అహమ్మదాబాద్ తప్ప పెద్ద పట్టణమేదీలేదు. గుజరాతీయులు కొత్త రాజధానిని నిర్మించుకోదలచారు. తమ రాజధానికి జాతిపిత మహాత్మా గాంధీపేరు, తమ సచివాలయానికి సర్దార్ వల్లభాయ్‌పటేల్ పేరు పెట్టడానికి వారు నిర్ణయించుకున్నారు. తమవారైన యీ మహానాయకుల పేర్లను గుజరాతీయులు పెట్టుకోదలచడం ఎంతో సముచితంగావుంది.

బొంబయి - మైసూరు సరిహద్దు తగాదా

మహారాష్ట్ర, గుజరాత్ భాషాధారిత రాష్ట్రవివాదం సామరస్యంగా పరిష్కారమైంది. కాని క్రొత్త రాష్ట్రాల అవతరణ శుభసమయంలో, బొంబయి – మైసూరు సరిహద్దుల వివాదం తీవ్రతరంగావడం విచారకరమైన విషయం. ఈ విషయంలో యుద్ధవాతావరణం ఏర్పడదం మిక్కిలి శోచనీయం. మైసూరు శాసనమండలి తీర్మానమూ, బొంబయి శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటనలు, సమస్యా పరిష్కారానికి దోహదకరంగాలేవు. ఇది కన్నడిగులను, మహారాష్ట్రులను రెచ్చగొట్టేదిగావున్నది. 1956లో జరిగిన రాష్ట్రాలపునర్విభజన సమయంలో తమకు అదనంగా లభించిన ప్రాంతాలను వదలుకోవడానికి మైసూరుకు యిష్టంలేదు. మైసూరులోని మహారాష్ట్ర ప్రాంతాలను తమకు తిరిగి ఇవ్వాలని మహారాష్ట్రులు పట్టుబడుతున్నారు. ఏప్రిల్ మొదటి తేదీలోగా బొంబయి – మైసూరు సరిహద్దుల వివాదం సంతృప్తికరంగా పరిష్కారం కాకపోతే, తాము సత్యాగ్రహం సాగిస్తామని సంయుక్త మహారాష్ట్ర సమితి బెదరిస్తున్నది. సుహృద్భావ వాతావరణం వుండవలసిన సమయంలో, పరిస్థితులు విషపూరితంగావడం విచారకరం. దీనికి పరిష్కారమార్గం లేకపోలేదు. కటాస్కర్ అవార్డు ప్రాతిపదికగా, యిచ్చిపుచ్చుకొనే ధోరణిలో బొంబయి, మైసూరు ప్రభుత్వాలు తమ సరిహద్దులను పరిష్కరించుకోవడమొక్కటే మార్గం. మనకు విరోధులు అనుకున్న పాకిస్తాన్, చైనాలతోనే యిచ్చిపుచ్చుకొనే విధానాన్ని అనుసరిస్తున్నప్పుడు, మన దేశంలోని యిరుగుపొరుగు రాష్ట్రాలు అంతటి సుహృద్భావాన్ని ప్రదర్శించలేవా?

——



● ఉభయ లోకోద్ధారక సంగ్రామం ఆర్థికరంగం వరకు పరిమితమైతే లోకకళ్యాణమే!

● ఈభూమినే వాసయోగ్యం చేయలేని మానవుని జూచి విధి వెక్కిరిస్తున్నది.

అమెరికాలో కూడా రష్యా ప్రవేశించింది. ఆఫ్రికా ప్రదేశాన్ని పాలకులు ఇదివరకే గుర్తించారు. అమెరికా అంటే లోకోద్ధారకుల దేశం ఒకటేగాదు; అట్టివి అనేకం గలవు. లోకోద్ధారకుల దేశానికి (U.S.A. అమెరికా సంయుక్త రాష్ట్రాలు) ఉత్తరాన కెనడా వున్నది. పొరుగున వున్న సహిల్యాక్ వల్ల సాయంపొందుతూ, స్నేహాన్ని, సఖ్యాన్ని పెంచుకుంటూ కెనడా భాగ్యవతియైనది.

దక్షిణానగల దేశాలలో లో. దేశానికి కెనడాలోవలె మైత్రి పెరగలేదు. ఎప్పటికప్పుడు సమస్యలే ఉత్పన్నమయినవి. భాగ్యవంతులైన లో. దేశీయులు ఆ దేశాలలో పెట్టుబడులుపెట్టి పారిశ్రామిక, వాణిజ్య వ్యాపంగంలో పడినారు. ఒక దేశంవారు ఇంకో దేశంలో ఆర్థికంగా ప్రబలస్థానం సంపాదిస్తే రాగల చిక్కులన్నీ అంతట ఆయా దేశాలలో లో. దేశీయ ధనస్వాములను, వ్యాపారులను, చివరకు లో. దేశీయ ప్రభుత్వాన్నీ ఎదుర్కొన్నవి.

దక్షిణాది అమెరికా దేశాలు స్పెయిన్, పోర్చుగల్ వగైరాల పెత్తనాన్ని కూలద్రోసి స్వరాజ్యం పొందినవి. లో. దేశం బ్రిటిష్ పెత్తనాన్ని, కెనడా బ్రిటిష్-ఫ్రెంచి పెత్తనాలనూ అట్లే కూలద్రోసి స్వరాజ్యం సంప్రాప్తించుకున్నవి. దక్షిణాది దేశాలు స్వరాజ్యంపొందిన తర్వాత అభివృద్ధి పొందడానికి మార్గాలను అన్వేషించినవి. ఆ సమయంలో ఆర్థికంగా లో. దేశం వాటిలో ప్రవేశించింది. రాజకీయంగా ఆయా దేశాలలోని ధూర్తాగ్రేసరులు పరిపాలన సాగించారు; సాగిస్తూవున్నారు. ఒక్క మెక్సికో దేశంలో ఈ వైపరీత్యాలు వైదొలగినవి; సోషలిస్టు దృక్పథంతో నడిచే ప్రజాస్వామిక రాజ్యం అక్కడ నడుస్తున్నది. మిగిలిన దేశాలలో మిలిటరీ-రాజకీయ రౌడీమూకాలు రాజ్యం చేస్తున్నవి. అర్జెంటీనాలో అదొక రకమైన ఫాసిజం నడిచింది.

దక్షిణాది అమెరికా దేశాలలో ఏర్పడిన గొడవలను పురస్కరించుకొని యితర దేశాలవారు యూరప్‌నుంచి ఆ ప్రాంతాలలో కలగజేసుకోవలెనని పూర్వం తాపత్రయ పడినారు. ప్రప్రథములైన లోకోద్ధారకులు యూరప్‌వారేగదా! ఆ సమయంలో మన్రో అనే లో. దేశీయాధ్యక్షుడు అడ్డం వచ్చి పైనుంచి ఎవ్వరూ తనదేశానికి దక్షిణానగల దేశాలలో జోక్యం పెట్టుకోవద్దన్నారు. అతడి 'శాసనం' నాటికి చెల్లింది. నాటినుంచి నేటివరకు దక్షిణాది అమెరికా దేశాల రాజకీయాలను లో. దేశమే తన పలుకుబడిలోనే వుంచుకుంటూ వస్తున్నది.

ఇటీవల ఒకరెండ్రి [illegible] కన్పించింది. ఒక దక్షిణాదిదేశం కమ్యూనిస్టు పాతకుడుగావుండే ఒకమహాశయుని గద్దెకెక్కించింది. వెంటనే లో. దేశీయులు తమ శక్తినంతా వినియోగించి అట్టిమహాశయుని గద్దెదింపించి, ఇంకో రాజ్యాన్ని ప్రతిష్ఠాపన చేయడానికి పాల్పడ్డారు.

ఇప్పుడు వారికొక పరీక్ష వచ్చింది. క్యూబా అనే దక్షిణాది దేశంలో రష్యా ప్రవేశించింది? ఆ దేశపు మిగులు పంచదారనంతా రష్యా కొంటున్నది; లో. పలుకుబడిలోని దేశాలకు దిగాలా చేయిస్తున్నది. రష్యా కూడా పంచదార వుత్పత్తి చేసే దేశమే; ఐనా, అధికస్య అధికం ఫలం. ఈ గొడవ లో. దేశాన్ని కలవరపరచింది; అధ్యక్షుడైన ఐసెన్‌హోవర్ దక్షిణాదికి పర్యటన కార్యక్రమం పెట్టుకున్నాడు.

'ఆర్థిక ప్రవేశం' (Economic penetration) ప్రస్తుతం రష్యా అంతర్జాతీయ విధానం. దానిని ఎదుర్కోడానికి లో. దేశం భూమిమీద గట్టిప్రయత్నం చేయవలసి వుంటుంది. రష్యను లోకోద్ధారకులకు పోటీ వస్తున్నారు. లోకోద్ధారకులు మీరా, మేమా అనే కలహం ఆరంభమైనది. ఈ ఉభయ లోకోద్ధారక సంగ్రామం ఆర్థికరంగంవరకు పరిమితమైవుంటే లోకకల్యాణమే ఎట్లాగైనను యిందుమూలాన సిద్ధించగలదు. అది మించి మిలిటరీరంగాన వ్యవహారం నడిందంటే లోకనాశనం నిశ్చయం. లోకనాశనంలో తామూ హతమై పోతారుగనక లోకోద్ధార

—[illegible] 8-వ పేజీలో

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ స్వేచ్ఛావిహారం!



కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ క్రొత్తగా విధించిన పన్నులపై 'శంకర్స్‌వీక్లీ' వ్యంగ్య చిత్ర వ్యాఖ్య.

అవినీతిని అదుపులో పెట్టండి- లేకుంటే వైదొలగండి!

-ముఖ్యమంత్రులకు ప్రధాని హెచ్చరిక?

మంత్రులు మున్నగు వున్నతాధికార వర్గాలలో అవినీతి ప్రబలిపోయిందని, వాటి విచారణకు న్యాయస్థానాన్ని మాజీ ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ ప్రారంభించిన ఆందోళన, దేశంలో తీవ్ర వ్యాప్తి దానికి దారితీసి, రాజకీయవర్గాలలో పెద్ద అలజడిని కల్గించింది.

దేశముఖ్ యీ సూచనను గూర్చి ఒక్క పార్లమెంటులోనే గాదు, శాసనసభలలో కూడా చర్చ తప్పలేదు. దీనిముందు చైనా దురాక్రమణవంటి ప్రధాన సమస్యలే మరుగుపడినవంటే, రాజకీయవాదులు దేశముఖ్ ఆరోపణలకిచ్చిన ప్రాముఖ్యం ఎంతయినది బోధపడినది.

అవినీతి విచారణకు శాశ్వత న్యాయస్థానాన్ని ఏర్పరచడం అభిలషణీయం కాదని, రాజ్యాంగ విరుద్ధమని ప్రధాని శ్రీ నెహ్రూ దేశముఖ్ సూచనను త్రోసివేసినా; అవినీతిని అరికట్టుటకు మాత్రం నెహ్రూ వేరు మార్గాలు అన్వేషిస్తున్నట్లున్నది. అవినీతికి పాల్పడిన వ్యక్తులపట్ల ప్రధాని యిక నిర్దాక్షిణ్యంగా వ్యవహరించగలరనే వదంతులు ఢిల్లీలో వ్యాపించినవి.

మంత్రులు మున్నగు వారిలోని అవినీతిని గూర్చి శ్రీ నెహ్రూ యిటీవల ముఖ్యమంత్రులందరికీ రహస్యంగా ఒక వుత్తరం వ్రాశారట.


తమ మంత్రుల అవినీతినిగూర్చి, వారి-వారి సన్నిహిత బంధువుల ఆస్తిపాస్తులను గూర్చి, వారి రాబడి మార్గాలనుగూర్చి విచారణ జరుపవలసిందిగా ప్రధాని ఆవుత్తరంలో ముఖ్యమంత్రులను కోరారట. "రోజురోజుకు ప్రబలిపోతున్న యీ అవినీతిని అరికట్టండి. లేకపోతే మీ పదవులలోవుండే అర్హతను మీరు కోల్పోతారు" అనికూడా ప్రధాని ముఖ్యమంత్రులను హెచ్చరించారని ఒక

—[illegible] 8-వ పేజీలో



దీర్ఘకాలమున్నికకు
మృదువైనవ్రాతకు
పూర్ణా ఇండస్ట్రీస్
గాంధీనగరం. విజయవాడ.2.
పూర్ణా పెన్

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, [illegible] ఫోను నెం. 71354
[illegible]
అన్ని మందులషాపులలోను దొరుకును



రాష్ట్రం స్వర్గతుల్యంకాగలదనే అభిప్రాయంకల్గించే క్రొత్తమంత్రుల ప్రకటనలు

ఆంధ్ర శాసనమండలిలో బడ్జెట్ మీద సభ్యుల సాధారణ చర్చలు ముగిసినవి. ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సంతృప్తికరంగా సమాధానమిచ్చారు. వారి బడ్జెట్ ప్రసంగంకంటే, సమాధానమే బాగుండినది. ఇక ఆంధ్రశాసనసభకు సంబంధించి, మంత్రులు తమతమ శాఖల పద్దులను ప్రతిపాదించారు. కమ్యూనిస్టులు మినహా, తక్కిన్నా సభ్యులందరూ నిర్మాణాత్మకమైన విమర్శలే చేశారు. తమతమ శాఖలకు సంబంధించి ఆయా మంత్రులు సమధికోత్సాహంతో, వచ్చే ఏడాదిలో ప్రభుత్వ విధానాలను వివరిస్తూ, సంతృప్తికరంగానే సమాధానాలు యిచ్చారు. ఆంధ్రసీమను స్వర్గతుల్యం చేయబోతున్నట్లుగా మంత్రులు అనేక క్రొత్త పథకాలను వెల్లడిస్తూ హామీలాగాసంగడం, లాబీవర్గాలకు ఆశ్చర్యం కల్గించింది. ఇన్ని పథకాలను, మంత్రులు అనుకున్న వ్యవధిలో, అమలు జరుపగలరా అనే సందేహంకూడ కలుగుతున్నది. క్రొత్తగా మంత్రులు గావడంతో, ప్రభుత్వ నిర్వహణలో సాధకబాధకాలు యింకా తెలియక, నూతనమంత్రులు వ్యవహరిస్తున్నారేమోననే అభిప్రాయం ఏర్పడుతున్నది. ఏమైనా నవ మంత్రుల ఉత్సాహం, సేవాభావం అభినందించదగినవే. అందరికంటే శ్రీ పి. వి. జి. రాజు, శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారలది ప్రత్యేకతగా వుంది.

శ్రీ రామకృష్ణారెడ్డిగారికి జోహార్లు

ఈ వుత్సాహ సంబరసమయాల్లోనే, కావలి శాసనసభ్యుడు, స్వాతంత్ర్య యోధుడు శ్రీ బత్తెన రామకృష్ణారెడ్డిగారి హఠాన్మరణం, అశనిపాతంవలె, సంభవించడంతో, శాసనసభ్యులు, మంత్రివర్గ సభ్యులు విచారసాగరంలో పడ్డారు. మంత్రులు, శాసనసభ్యులు శ్రీ రామకృష్ణారెడ్డిగారికి జోహార్లర్పించారు. ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ప్రతిపాదించిన సంతాప తీర్మానాన్ని సభ్యులంతా రెండు నిముషాలపాటు నిలబడి ఆమోదించిన తర్వాత సభ గంటసేపు వాయిదా వేయబడింది. శ్రీ రామకృష్ణారెడ్డి మృతికి పలువురు తీవ్ర సంతాపాన్ని వెలిబుచ్చారు. శాసనసభా స్వతంత్రపార్టీకూడ ప్రత్యేకంగా సంతాపతీర్మానం చేసింది.

శాసనసభలో స్వతంత్రపార్టీ

డాక్టరు మర్రి చెన్నారెడ్డి, శ్రీ కందుల ఓబులరెడ్డి ప్రభృతులు తొలగిన తర్వాత స్వతంత్రపార్టీ బలం శాసనసభలో 18మంది, శాసనమండలిలో 7 గురితో ఏర్పడింది. శాసనసభ స్వతంత్రపార్టీకి శ్రీ గౌతు లచ్చన్న అధ్యక్షులుగా; శ్రీయుతులు పి. రాజగోపాలనాయుడు (అసెంబ్లీ), వి. హెచ్. పరశురామానాయుడు (కౌన్సిల్) ఉపాధ్యక్షులుగా; శ్రీ బి.వి. శివయ్య (అసెంబ్లీ), యం. వి. శాస్త్రి (కౌన్సిల్) కార్యదర్శులుగా; శ్రీ టి. అప్పారావు (అసెంబ్లీ), శ్రీ టి. రాఘవరాజు (కౌన్సిల్) పార్టీ చీఫ్ విప్‌లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఓటులేనిమంత్రి ఓటుజేసినఉదంతం

అటవీశాఖపద్దుపై చర్చ అనంతరం ప్రతిపాదించిన ఒక కోత తీర్మానంమీద, పబ్లిక్ వర్క్సు శాఖామాత్యులు శ్రీ అల్లూరి ఓటు చేయగా, అంతట కమ్యూనిస్టు సభ్యులొకరు పబ్లిక్ వర్క్సు మంత్రి ఓటుచేయవచ్చునా అని అడిగారు. ఓటుచేయడానికి వీలులేదని స్పీకర్ అన్నారు. శాసనసభ్యుడు కానందున శ్రీ అల్లూరికి ఓటుహక్కులేదు. ఈ విషయం వారు మరచిపోయి ఓటుచేసినట్లున్నది. ఎటూ శ్రీ అల్లూరి జూన్ నెలలోగా శాసనమండలిలో సభ్యులుకాగలరు కాబట్టి వారికి యీ అవస్థ త్వరలో తొలగిపోతుంది.

భూసంస్కరణబిల్లు జులై నెలకు వాయిదా

భూకమతాల బిల్లుపై సెలక్టుకమిటీ పరిశీలన యింకా పూర్తికాలేదు. సెలక్టుకమిటీ నివేదికను, శాసనసభలో ప్రవేశపెట్టేందుకు వచ్చేజూలై 31 తేదివరకు గడువుపొడిగించాలని ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి కోరారు. ఈ ప్రతిపాదనను శాసనసభ ఆమోదించింది.

జాయింటుపట్టాల రద్దుకుహామీ

రు. 8 కోట్ల 75 లక్షల 88వేల రివెన్యూ, జిల్లాపరిపాలన, జమీందార్లకు నష్టపరిహారం పద్దులను రివెన్యూమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి ప్రవేశపెడుతూ, వ్యవసాయాదాయములపై పన్నును వ్యతిరేకించారు. ఉమ్మడి వ్యవసాయాన్ని ప్రోత్సహించే విషయం ప్రభుత్వ ఆలోచనలో కలదన్నారు. సమగ్రమైన కౌలుదారీ చట్టంరావడంతో జాయింటు పట్టాలు రద్దవుతాయన్నారు. బంజరు భూములను త్వరగా పంపిణీచేయుటకు త్వరలో ఒక వుద్యమాన్ని ప్రారంభింపబోతున్నట్లు, అందుకు ప్రత్యేకసంఘాలు ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడిచేశారు. ఆంధ్ర తెలంగాణాలలో గ్రామోద్యోగులకు ఒకేవిధమైన జీతాలస్కేల్లు పెట్టుతామన్నారు. అన్ని తాలూకాలలోను అగ్నిమాపక కేంద్రాలను నెలకొల్పాలని ప్రభుత్వం నిశ్చయించిందన్నారు. పై పద్దులను సభవారు మంజూరుచేశారు.

ఒంగోలు పశువులకు విక్రయసౌకర్యాల హామీ

అడవులు, మత్స్యశాఖ, పశుగణాభివృద్ధి శాఖల పద్దులను మంత్రి శ్రీ యమ్. పళ్లంరాజుగారు ప్రవేశపెడుతూ, ఒంగోలు పశుపోషకులకు విక్రయసౌకర్యాలను కల్పించడానికి ఒంగోలులోనో, నెల్లూరులోనో శాశ్వతమైన మార్కెట్టును స్థాపించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి శ్రీ పళ్లంరాజుగారు హామీయిచ్చారు. ఇది చాల మంచి స్కీము. ఎంత త్వరగా అమలుజరిగితే అంత మంచిది.

మత్స్య పరిశ్రమ సలహాసంఘాన్ని నియమించ దలిచినట్లు; ఆంధ్రదేశపు అడవులలో కాఫీ, మిరియాలు, ద్రాక్ష, అనాస మొదలైన తోటలు పెంపకం ప్రారంభించినట్లు; విజయవాడ హైదరాబాద్ నగరాల పాలపథకానికి రు. 4 కోట్ల ఖర్చుకు రాష్ట్రప్రభుత్వం ఆమోదించినట్లు శ్రీ పళ్లంరాజుగారు తెలియజేశారు.

రు. 609 కోట్లతో ఆంధ్రప్రదేశ్‌కు తృతీయ పంచవర్షప్రణాళిక

ప్రణాళిక, జిల్లాపరిషత్తులు, పంచాయితీ సమితులకు సంబంధించి రు. 5 కోట్లపద్దును ప్రణాళిక శాఖామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రతిపాదిస్తూ, పంచాయితీ సమితుల అభివృద్ధి పథకాలను, స్థానికాభివృద్ధి పథకాలను పంచాయతీలద్వారా అమలు జరిప

—కొరవ 9.వ పేజీలో

ఇతర జిల్లాలు

విజయవాడ నీటిఎద్దడి

ఒంగోలులోవలెనే విజయవాడ ప్రజలను కూడ నీటిఎద్దడి బాధించేటట్లున్నది. ఎండాకాలం ప్రవేశించకపూర్వమే, విజయవాడలో నీటిఎద్దడి ఏర్పడింది. మున్ముందు తీవ్రంగావచ్చునని ప్రజలు భయభ్రాంతులైవున్నారు. ఇప్పటికే, నీటి పంపుల వద్ద స్త్రీలు బిందెలు నీళ్ళకోసం నానాటంటాలు పడుతున్నారు. కూడలిస్థానాలలో కొన్ని కొళాయిలు అప్పుడే కట్టివేయబడ్డాయి. ఆ ప్రాంతాలలో జనం చాలా అవస్థపడుతున్నారు. కృష్ణలంకలో క్రొత్త త్రవ్విన గొట్టం బావులు 1000 గాలన్లు సప్లయిచేయగలవనుకున్నవి, 300 గాలన్లకు మించియివ్వడంలేదట. ప్రభుత్వం తక్షణమే చర్యతీసుకోకపోతే పరిస్థితి విషమించే సూచన కన్పిస్తున్నది.

పందుల బెడద నివారణ

విజయవాడ పట్టణంలో విచ్చలవిడిగా తిరుగుతూ, వీధుల్ని అపరిశుభ్రంచేస్తూ కీడులో మేలుగావుంటున్న వేలాదిపందుల బెడద త్వరలోనే తప్పిపోతుంది. లైసెన్సులు లేకుండా విచ్చలవిడిగా తిరుగుతుండే పందులను గురించి, వాటి యజమానులు 15 రోజులలోగా జాగ్రత్తవహించకపోతే, ఆ పందులను పట్టుకొని చంపివేయడం జరుగుతుందని మునిసిపాలిటీ నోటీసు జారీచేసింది.

* * *

విజయవాడ పట్టణంలో రోడ్ల అభివృద్ధికోసం ఆ పురపాలక సంఘం 5 లక్షల రూపాయల అప్పుకోసం ప్రభుత్వానికి దరఖాస్తుచేసింది. పట్టణంలో డ్రయినేజి పథకాన్ని త్వరలో పూర్తిచేయాలనికూడా ప్రభుత్వాన్ని కోరింది. హరిజనకాలనీకోసం పడమటలో 11 ఎకరాలు, మరికొ ప్రాంతాలలో నివసిస్తున్న వారికి వసతికల్పించే నిమిత్తం విద్యాధరపురంలో 12 ఎకరాలు సేకరించినట్లు కమీషనర్ చెప్పారు.

దారాసింగ్ కుస్తీపోటీలు

విజయవాడ ఆంధ్రజింఖానా ఆటస్థలంలో జరుగుతున్న కుస్తీపోటీలు, ప్రజలను విశేషంగా ఆకర్షించినవి. కుస్తీపోటీలలో "రుస్తుం యిహింద్" దారాసింగ్, తన ప్రత్యర్థి అమెరికన్ ఛాంపియన్ ఛారల్ వాన్ హెక్సే, పొట్టన రౌండులో, 'ఇండియన్ డెస్‌లాక్' అనే పట్టులో ఓడించారు. హెక్సే ఓటమి అంగీకరించారు. మిగతా రెండు రౌండ్లనుకూడ వదలుకున్నారు. అంతకు ముందు అరబ్ ఛాంపియన్ హాడీఅయూబ్ ఢిల్లీ వస్తాదు ధరమారాతో కుస్తీపట్టారు. దారాసింగ్ అరబ్ వస్తాదుతోకూడ కుస్తీపట్టారు.

—కొరవ 9.వ పేజీలో

డిప్యూటీ స్పీకరుగా శ్రీమతి సదాలక్ష్మి

శ్రీ కొండా లక్ష్మణ్ మంత్రి అయిన కారణంగా ఖాళీబడిన శాసనసభ డిప్యూటీ స్పీకరు పదవికి, తెలంగాణా హరిజన శాసన సభ్యురాలు, 31 సంవత్సరాల వయస్సుగల విదుషీమణి శ్రీమతి టి. యన్. సదాలక్ష్మిగారు, 15 తేది ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ సీతారాం యాత్రా స్పెషల్ సర్వీస్
సంపూర్ణ తూర్పు—ఉత్తర—పశ్చిమదేశ యాత్ర
భూప్రదక్షిణం! 7500 మైళ్ళు!! 75 రోజులు!!! 65 క్షేత్రములు!!!!
20–4–1960 తేదీన రెండు రైలుపెట్టెలతో జగన్నాథం, కాశి, బదరి, కాశ్మీర్, పంచద్వారకలతో - పంచజ్యోతిర్లింగములతో 65 క్షేత్రములు దర్శనీయములు.
బదరి, కాశ్మీర్ రానుపోను బస్సుచార్జీలు - రెండుపూటలు బ్రాహ్మణ భోజనంతో సహా. టిక్కెట్టు 1.కి రూ. 400/- లు – కొద్దిసీట్లుమాత్రమే కలవు.
వివరములకు:- కె. యస్. చౌదరి, బి. ఏ., తిరుపతి—చిత్తూరుజిల్లా.





- ఉభయ లోకోద్ధారక సంగ్రామం అర్థికరంగం వరకు పరిమితమైతే లోకకళ్యాణమే!
- ఈభూమినే వాసయోగ్యం చేయలేని మానవుని జూచి విధి వెక్కిరిస్తున్నది.

అమెరికాలోకూడా రప్యా ప్రవేశించింది. ఆఫ్రికా ప్రజలన్ని పారకులం చదివి వినిపించేసుర్తించారు. అమెరికా అంటే లోకోద్ధారకులదేశం ఒకప్పుడుగాదు; అట్టివి అనేకం గలవు. లోకోద్ధారకుల దేశానికి (U.S.A. అమెరికా సంయుక్త రాష్ట్రాలు) ఉత్తరాన కెనడావున్నది. పాపసంవున్న పహిల్వాన పల్ల పాయంపొందుతూ, స్నేహాన్ని, సఖ్యాన్ని పెంచుకుంటూ కెనడా భాగ్యవతియై వది.

దక్షిణావగల దేశాలలో లాటిన్ దేశానికి కెనడాతోపలె మైత్రి పెరగలేదు. ఎప్పటి కప్పుడు సమస్యలే ఉత్పన్నమయినవి. భాగ్య వంతులైన లాటిన్ దేశీయులు ఆ దేశాలలో పెట్టుబడులుపెట్టి పారిశ్రామిక, వాణిజ్య వ్యాపంగంలో పడిపారు. ఒక దేశంవారు ఇంకోదేశంలో ఆర్థికంగా ప్రజలస్థావరం పంపాదిస్తే రాగల చిక్కులన్నీ అంతట ఆయాదేశాలలో లాటిన్ దేశీయ ధనస్వాములను, వ్యాపారులను, చివరకు లాటిన్ దేశీయ శ్రీభుత్వాన్నీ ఎదుర్కున్నవి.

దక్షిణాది అమెరికా దేశాలు స్పెయిన్, పోర్చుగల్ వగైరాల పెత్తనాన్ని కూలదోసి స్వరాజ్యం పొందినవి. లాటిన్ దేశం బ్రిటిష్ పెత్తనాన్ని, కెనడా బ్రిటిష్-ఫ్రెంచి పెత్తనాలనూ అక్కడ కూలద్రోసి స్వరాజ్యం సంప్రాప్తించుకున్నవి. దక్షిణాది దేశాలు స్వరాజ్యంపొందిన తర్వాత అభివృద్ధి పొందడానికి యత్నాలను అన్వేషించినవి. ఆ సమయంలో ఆర్థికంగా లాటిన్ దేశం వాటిలో ప్రవేశించింది. రాజకీయంగా ఆయాదేశాలలోని భూకామ్రాగపరులు పరిపాలన పాగించారు; పాగిస్తూవున్నారు. ఒక్క మెక్సికో దేశంలో తప్ప వైఖరీశ్యాలు వైదొలగినవి; సోవలిస్టు దృక్పథంతోడిచే ప్రజాస్వామిక రాజ్యం అక్కడ వదుస్తున్నది. మిగిలిన దేశాలలో మిలిటరీ-రాజకీయ కౌడీమూకలు రాజ్యంచేస్తున్నవి. ఆర్జెంటీనాలో అదొక రకమైన ఫాసిజం వడిచింది.

దక్షిణాది అమెరికా దేశాలలో ఏర్పడిన గొడవలను పురస్కరించుకొని యితర దేశాల వారు యూరప్‌నుంచి ఆ ప్రాంతాలలో కలగజేసుకోవలెనని పూర్వం కూడ పత్నియ పడిపారు. ప్రప్రథమమైన లోకోద్ధారకులు యూరప్ వాళ్ళేగదా! ఆ సమయంలో మన్రోసిద్ధాంత లాటిన్ దేశీయాధ్యక్షుడు అడ్డం వచ్చి వైనుంచి ఎవ్వరూ తనదేశానికి దక్షిణాదిగల దేశాలలో కోళ్యం పెట్టుకోవద్దన్నాడు. అతడి శాసనం నాటికి చెల్లింది. నాటినుంచి నేటివరకు దక్షిణాది అమెరికా దేశాల రాజకీయాలను లాటిన్ దేశమే తన కంకుబడిలోనే వుంచుకుంటూ వస్తున్నది.

ఇటీవల ఒకరంధ్రం పడే టట్లు కన్పించింది. ఒక దక్షిణాదిదేశం కమ్యూనిస్టు కాకపోయినా అమెరికా దేశాలకు కొరకరాని కొయ్యగా తయారయింది. ఆ దేశం క్యూబా. ఆ దేశాధ్యక్షుడు ఫిడెల్ కాస్ట్రో. అతడు అమెరికా దేశాలకు కొరకరాని కొయ్యగా తయారయినాడు. అతడు అమెరికా దేశాలకు కొరకరాని కొయ్యగా తయారవడానికి కారణం అమెరికా దేశాలు అతడిని కొరకరాని కొయ్యగా తయారుచేయడమే. అమెరికా దేశాలు అతడిని కొరకరాని కొయ్యగా తయారుచేయడానికి కారణం అతడు కమ్యూనిస్టు కాకపోయినా కమ్యూనిస్టు కాకపోయినా కమ్యూనిస్టు కాకపోయినా



రాయిగుంటపల్లి అగ్నిప్రమాదం

—o—

ధాన్యం, పశుగ్రాసం అంతా బూడిద: 40 వేలు నష్టం

—o—

చల్లకాల్వకు గూడలివద్ద రెగ్యులేటర్ నిర్మించండి: ఇర్రిగేషన్ మంత్రికి వినతి

రాయిగుంటపల్లి పరశురామప్రీతి

కనిగిరి తాలూకా రాయిగుంటపల్లెలో 30 కుటుంబాలకు చెందిన 70 యిండ్లు కాలిపోయినవి. ధాన్యమూ, పశుగ్రాసమూ, యిండ్లలోని యావద్వస్తుసామాను బూడిదైనవి. నష్టం 40 వేలుంటుంది. తాసిల్దారుగారు నష్టాన్ని స్వయంగాచూచి, కుటుంబానికి 30 రూపాయలవంతున సహాయం చేయించారు. జిల్లా వెంకటేశ్వర్లుగారు కూడా చీరాలు పంచాలు జేసి సహాయపడ్డారు. వీరికి కృతజ్ఞులము.

—గాదంశెట్టి వెంకటేశ్వర్లు.

గూడలివద్ద చల్లకాల్వకు రెగ్యులేటరు

కొండూరు శాసనసభ్యుడు శ్రీ పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డిగారు స్వర్ణముఖి గూడలి వద్ద రెగ్యులేటరు నిర్మించవలసిన అవసరాన్ని గూర్చి, ఇర్రిగేషన్ మంత్రి శ్రీ సత్యనారాయణరాజుగారికి ఒక నివేదిక సమర్పించారు.

చల్లకాల్వ స్వర్ణముఖినుండి బయలుదేరుచోట, వెల్లువలవల్ల, హెడ్ వర్క్సు తరచు కొట్టుకొనిపోతూ, ఆ కాల్వక్రిందవున్న 1500 ఎకరాలకు, గ్రామాలకు తీవ్రనష్టం వాటిల్లుతున్నదని, లక్షలువెచ్చించి ఎన్నిసార్లు మరమ్మత్తుచేసినా నిరుపయోగమవుతున్నదని, 1957–58 లో వెల్లువలు వచ్చినపుడు మంత్రి, చీఫ్ యింజనీరు గారలు స్వయంగాచూచి, గూడలివద్ద రెగ్యులేటరు నిర్మించుటకు వాగ్దానంచేశారని, కాని యిప్పటివరకు ఆ ప్రయత్నంలేదని, స్వర్ణముఖికి వెల్లువవస్తుందేమోనని ప్రజలు భయపడుతున్నారని, కావున యీ రెగ్యులేటరును వెంటనే నిర్మించవలసిందిగా శ్రీ గోపాలకృష్ణారెడ్డిగారు నివేదికలో కోరారు.

—కూ. వి.

బొట్లగూడూరు సన్మానం

జిల్లా పరిషత్తుకు, కనిగిరి సాగర్ బ్లాకు ప్రాంత ప్రతినిధిగా ఎన్నికైన శ్రీ గోర్ల తిరుపతినాయుడుగారిని, బొట్లగూడూరు కేంద్ర ప్రాథమికోపాధ్యాయులు నెల 27 తేదీ ఘనంగా సన్మానించి, తమ కష్టనిష్ఠూరాలను విన్నవించుకున్నారు. శ్రీ తూమాటి కృష్ణమూర్తిగారిచే పంచరత్నములు చదువబడెను. శ్రీయుతులు అబ్రహాం, డేవిడ్, సుబ్బారావు చిన్నయ్యగారలు ప్రసంగించారు.

—వి. వి. సూర్యనారాయణ.

సూళ్లూరుపేట సంఘం

క్రొత్తగా ప్రారంభించబడ్డ తాలూకా మాజీసైనికుల సంఘానికి శ్రీ ఎన్. మహాదేవయ్యగారిని అధ్యక్షులుగా; శ్రీ కె. రామయ్య, యస్. భాదరుసాహెబ్ గార్లను కార్యదర్శులుగా; పి. జోసెఫ్ గారిని కోశాధికారిగా ఎన్నుకొనిరి.

—ఒ. వి.

చింతవరం వైద్యశాల

మా పంచాయతీ అధ్యక్షుడు, మునసబు రమణారెడ్డి, అగస్త్యరెడ్డి శివస్వామిరెడ్డి గారలు వైద్యశాల భవననిర్మాణంలో నిమగ్నులైయున్నారు. అది త్వరలో పూర్తి కాగలదు. హాస్పిటలుకు డాక్టరును నియమించి, వైద్యసౌకర్యం కల్పించవలసిందిగా కోరుతున్నాము.

—వి. రామయ్య.

రాపూరు ఉపాధ్యాయులు

రాపూరు తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశం నెల 28 తేదీ శ్రీ కె. సుబ్బయ్య అధ్యక్షతన పొదలకూరులో జరిగి ఈ దిగువ తీర్మానములు గావించబడినవి.

పే కమిటీ ప్రసాదించిన కొద్దిపాటి లాభమైనా ఉపాధ్యాయులకు చెందునట్లు జీతములు నిర్ణయించి, మాతృసర్క్యులర్లు, పాతబకాయీలు మార్చి ఆఖరులోగా ముట్టచెప్పవలసిందిగా కోరుతూ; ప్రభుత్వ స్వాధీనం కాకుండా వున్న పాఠశాలలను వెంటనే స్వాధీనంచేసుకోవలసిందిగాను; ఉద్యోగ విరమణ వయస్సును 60 గా నిర్ణయించి, పోస్టులో గాకుండా గ్రేడునుబట్టి స్కేలును యిచ్చుటకు అంగీకరించవలసిందిగా కోరుతూ; ప్రాథమిక పాఠశాలల హెడ్మాస్టర్లకు రూ 10 ల చొప్పున డ్యూటీ అలవెన్సు యివ్వాలని; కోరినప్పుడు అదనపు టీచర్ల నియామకం విషయంలో ఆలస్యం లేకుండా చూడాలని; రెండు సంవత్సరాల సర్వీస్ అనంతరం ప్రొబేషన్ డిక్లేర్ చేసి ఉద్యోగం ఖాయపరచాలని మున్నగు తీర్మానములు గావించబడినవి.

—కార్యదర్శి.

ఆత్మకూరు గ్రామాలకు స్కూళ్లు, ఆస్పత్రులు

ఆత్మకూరు తాలూకా సంగం పెద్దపాడులో ఒక రూరల్ డిస్పెన్సరీని నెలకొల్పుటకు – అనంతసాగరంలో ఒక మాధ్యమిక పాఠశాల; ఆత్మకూరులో ఒక బాలికల మిడిల్ స్కూలు స్థాపించుటకు జిల్లాపరిషత్తు తీర్మానించినట్లు తెలుస్తున్నది.

శాసనసభ్యుడు శ్రీ ఆనం సంజీవరెడ్డిగారి కృషిఫలితమే యీ ఆత్మకూరు అభివృద్ధి కార్యాలకు కారణం. తనను ఎన్నుకోవడం లాభదాయకమని రుజువు చేసుకుంటున్న సంజీవరెడ్డికి మా అభినందనలు.

—ఒక అభిమాని.

పెండ్లయిన 18 ఏండ్లకు 18 వ బిడ్డ!

ఇంగ్లండులోని ఒక తల్లి 18 వ బిడ్డను కన్నది. ఈమె వయస్సు 36 సంవత్సరాలు. ఈమెకు వివాహమై 18 సంవత్సరాలైనదట. ఈమెపేరు గ్వెన్ స్టోన్.

ఈమె భర్త జాన్ వయస్సు కూడా 36 సంవత్సరాలు. అతను ఒక లోహ కార్మికుడు.

శ్రీమతి స్టోన్‌కు పుట్టిన 18 మంది బిడ్డలలో 15 గురు సజీవులట. అందులో పదిమంది మగపిల్లలు, ఐదుగురు ఆడుబిడ్డలు.

కావలి వార్తలు

రాష్ట్రపతి జాతీయ బహుమానం పొందిన శ్రీ అలిబి మల్లికార్జునయ్యగారిని, స్థానిక ఉపాధ్యాయ సంఘంవారు 5 తేదీ ఘనంగా సన్మానించారు. హైస్కూలు హెడ్ మాస్టరు శ్రీ శానుభోగ రామస్వామిరావు గారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కె. యస్. సుందరరాజారావు, వేదుల సత్యనారాయణ శాస్త్రి, వై. కోదండరామయ్య, డి. సుబ్బరామయ్య, యస్. రామమూర్తి ప్రభృతులు శ్రీ మల్లికార్జునయ్య ఆదర్శోపాధ్యాయుడుగా చేస్తున్న విద్యాసేవను ప్రస్తుతించారు. సన్మానపత్రము, చందనతాంబూల సహితంగా నూతనవస్త్రములు సమర్పించబడినవి.

—ఒ. వి.

* * *

టవున్ లోని దాదాపు 170 మంది లాగుడు బండ్ల కూలీలు, హెచ్చుకూలీకోసం నెల 7 తేదీ సమ్మెకు ప్రారంభించి 12 తేదీ వరకు కొనసాగించారు. వర్తకసంఘం వారుకూడా 8 తేదీ నుండి హర్తాళ్ జరిపించారు. ఈ విధంగా యిద్దరూ భీష్మించుకొని కూర్చున్నారు. కాని ఆర్. డి. ఓ. గారు జోక్యం కల్పించుకొని సమ్మె విరమింపజేశారు. పరిశీలనలలో కూలీలవిషయం సానుభూతిపూర్వకంగా పునఃపరిశీలించబడుతుందనే హామీపై కూలీలు 12 తేది పనులకు వెళ్లారు. పరిష్కారం సాధించిన డిప్యూటీకలెక్టరుగారికి మా అభినందనలు.

—ఒ. వి.

నాయుడుపేట బి. డి. ఓ.

ఒక సమితి సభ్యునిపట్ల అమర్యాదకరంగా వ్యవహరించాడని ఒకవార్త. అభివృద్ధికేంద్రాల పథకం, ప్రజల సహాయ, సహకార సానుభూతులమీద ఆధారపడిన పనే విషయాన్ని బ్లాకు అధికార్లు విస్మరించి వ్యవహరిస్తే తాము చేయగలిగేదేమీ వుండదు; ఆ పథకం విఫలం కాకతప్పదు. బ్లాకు ఉద్యోగులు తాము అధికార్లమని గాకుండ సేవాభావంతో పనిచేయాలని; ప్రజలతో కలిసిపోవాలని ప్రభుత్వం ఎన్నోసార్లు స్పష్టంచేస్తున్నది. ఆ హెచ్చరికను గమనించి నడుచుకోకపోతే ఆ కార్యక్రమం కుంటుపడుతుంది. ఇకముందైనా విమర్శలకు అవకాశమివ్వవద్దని నాయుడుపేట బి.డి.ఓ. గారిని కోరుతున్నాము.

—సి. రెడ్డి.

బుచ్చి ప్రేమీమండలి

హిందీ ప్రేమికుల సమావేశం గత వారంలో జరిగింది. ధనాదాయం హిందీ ప్రేమీమండలి కార్యదర్శి శ్రీ పఠకొళ్ళలరం రాఘవయ్యగారు ప్రసంగించి, పునీత హిందీశిక్ష

—తరువాయి 11 వ పేజీలో

జనవాణి

అర్బన్ బ్యాంక్ ఎన్నికలలో కులతత్వం

నెల్లూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకి డైరక్టర్ల ప్రెసిడెంటుగా శ్రీ వి. అనంతరామయ్య మొన్న ఎన్నికయ్యాడు. అధ్యక్ష ఎన్నికముందునుండీ; బ్యాంకు నిర్వహణలో నేమి, యీ మధ్య ఎన్నికలలోనేమి ప్రదర్శింపబడ్డ కులతత్వం శోచనీయం.

మొదటినుండి ఆ బ్యాంకులో బ్రాహ్మణ పక్షపాతం కొంచెముండుచుండినది. చెంగన్న తప్ప అందరు డైరక్టర్లు, వాటాదారులు బ్రాహ్మణులే. బ్రాహ్మణులకు మాత్రమే అప్పులిచ్చేవారు. దానికి ఆనాటికి నెల్లూరు వెంకటప్పయ్య ప్రెసిడెంటు. కొన్ని సంవత్సరాలక్రితం ఆ బ్యాంకిని సూపర్ సీడ్ చేయడంద్వారా స్పెషల్ ఆఫీసరువచ్చి అందరికి అప్పులిచ్చాడు. బ్రాహ్మణేతరులుకూడా ఓటర్లైనారు. తరువాత జరిగిన ఎన్నికలలో శ్రీ పోలు రమణయ్యనాయుడు, ఆరిగెల సుబ్బరామయ్య, పుట్టా నాగిరెడ్డి, అనంతరామయ్య మొదలగువారు డైరక్టర్లు – ప్రవేశించారు.

రెండు సంవత్సరముల క్రితం మొన్నటివరకు బయటు ఒక డైరక్టరును కోఆప్టు చేసుకో వలసివస్తే కె. వి. రమణయ్య అనే కమ్యూనిస్టును కోఆప్టు చేయించాడు అనంతరామయ్య. యీనాడు అనంతరామయ్య బి ధపట.

పోయిన సంవత్సరం తను బాపినిచ్చిన వ్యక్తి డిఫాల్టరైనాడు గనుక, శ్రీ పోలు రమణయ్యనాయుడు డైరక్టరు పీఠమునుండి తొలగించబడ్డాడు. ఆ ఖాళీలో కమ్మ అతనే మరియొక బంధువును కోఆప్టు చేయించాడు అనంతరామయ్య. ఈ కమ్మగారు డైరక్టర్ కె. రమణయ్యకుకూడా బంధువు. ఇన్ని బ్రాహ్మణేతర డైరక్టర్ల ఖాళీలలో బ్రాహ్మణులనే కోఆప్టు చేయించడంతో, ఆరిగెల సుబ్బరామయ్యకు కోపంవచ్చి తన డైరక్టరు పీఠానికి రాజీనామా పెట్టబోగా అందరూ బ్రతిమలాడి నిలిపారు.

సరే యీ మధ్య మూడుసీట్లకు ఎన్నిక జరిగింది. పూడిపోయినవారు – శ్రీయుతులు నెల్లూరు వెంకటప్పయ్య, కొట్రా ఆదిశేషయ్య, కె. వి. రమణయ్య. వెంకటప్పయ్య, ఆదిశేషయ్య పోటీచేయలేదు. కమ్యూనిస్టులు కానివారు ఇద్దరు – శ్రీ ధూర్జటి వెంకటరావు, కేపూరి సుబ్రహ్మణ్యం (యిద్దరు బ్రాహ్మణులు) నామినేషన్లువేశారు. అనంతరామయ్య గ్రూపు మద్దతునిచ్చి నిలబెట్టవేశారు – 1. సన్నె శేషయ్య (శాసనసభ్యుడు) 2. ఎన్. శాంతారావు 3. కె వి. రమణయ్య. శేషయ్యగారినామినేషన్, ప్రొపోజర్ లేకగాని, సెకండరు లేకగాని కాకుండా మరియొకని ద్వారా ఎన్నికల ఆఫీసరుకు అందింపజేశారు. శేషయ్య నామినేషన్ కొట్టివేయబడినది.

—తరువాయి 11 వ పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

పాలిటెక్నిక్

పాలిటెక్నిక్‌ను నెల్లూరులోనే నెలకొల్ప టకు నిర్ణయించి, ఆంధ్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి వ్రాసినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి మంత్రిత్వం నెల్లూరుకు చేస్తున్న ప్రధమ సహాయంగా దీనిని మనం భావించి వారిని అభి నందించవలసి వుంటుంది.

పాలిటెక్నిక్‌కు లక్ష సంతున విరాళ మిచ్చుటకు ఔదార్యంగా ముందుకువచ్చిన మస్తగుంట దాతలలో ఒకరు ఎందువల్లనో వెను కకు పోయినట్లు తెలుస్తున్నది. మన పన్నుల విధానం పేదల కేనా కొక్కటిగానే గాక; దాతల చేతులు బంధించేదిగా కూడా వుంటు న్నది. బహుశా యీ కారణంవల్లనే ఆదాత ముందుకొచ్చుటకు సాహసించలేక పోయా డేమో! అసలు లక్షవాగ్దానం విషయమే తెలియదన్నాడట. ఇది యింకా బాగున్నది!

ఎట్లనయినా నెల్లూరులో పాలిటెక్నిక్ స్థాపింపబడాలనే దృఢసంకల్పంతో, లోటు బడిన లక్షనుగూడా తానే భర్తీ చేయగలనని శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు వాగ్దానం చేయడం వారి దానశరతకు, త్యాగబుద్ధికి, నెల్లూరు అభివృద్ధిపట్ల వారికున్న ఆసక్తికి ప్రబలనిదర్శనం.

ఔదార్యానికి ఆనాదిగా రేబాలవారి కుటుంబం నెల్లూరు మండలంలో కీర్తిగాంచి నది. గతంలో వీరి కుటుంబ ధర్మాలకు నెల్లూరు ఎంతగానో పాత్రమైనది. పార్లమెంటు సభ్యులు శ్రీ లక్ష్మీనరసా రెడ్డిగారి పెదతండ్రి లక్ష్మీనరసారెడ్డి పురమందిరాన్ని నిర్మించి, వర్ధమాన సమా జాన్ని నెలకొల్పి తన పేరును శాశ్వతమొన ర్చుకొన్నారు. లక్ష్మీనరసారెడ్డిగారి తండ్రి శ్రీ సుందరరామరెడ్డిగారి స్మృతిచిహ్నంగా ఒక హైస్కూలు నిలచియున్నది. ఇవి గాక రేబాలవారి కుటుంబ యశస్సును నిత్యం తల పుకు తెస్తూ ఆ మెరికల్ హాస్పిటల్ వద్ద రోగుల వసతిగృహాలు వెలసియున్నవి. స్వర్గీయ పట్టాభిరామరెడ్డిగారి పఠనమందిరం, కన్యకలాస్పత్రిలో సరస్వతమ్మగారి వార్డు, క్షయాసుపత్రిలో 20 పడకల బెజవాడ సుబ్బమ్మవార్డు రేబాలవారి కుటుంబ త్యాగ ఫలితాలే. ఈ విధంగా నెల్లూరు రేబాలవారి ఔదార్యానికి ప్రదర్శనశాలా అన్నట్లున్నది.

ఇప్పుడు లక్ష్మీనరసారెడ్డిగారి దానాలు జిల్లా, రాష్ట్ర అవధులు దాటినవి. కుటుంబ పారంపర్యంగా సంక్రమించిన యీ ఔదార్యం లక్ష్మీనరసారెడ్డి గారివల్ల పరిమళిస్తున్నది. లక్ష్మీనరసారెడ్డిగారు ఇప్పటికి సుమారు రెండు లక్షల రూపాయలు శాశ్వతధర్మాలు చేశారు. ఇప్పుడు ఒక్క పాలిటెక్నిక్‌కే రెండులక్షలు విరాళమిస్తున్నారు. ఈ దానం త్యాగం యింతవరకు జిల్లాలోనే అపూర్వ మని చెప్పవచ్చును. ఈ మహాదార్యానికి చిహ్నంగా పాలిటెక్నిక్‌ను వీరిపేరుతో పెట్ట డం వుచితము, ధర్మమని మా అభిప్రాయం. దాత కోరకపోయినా ఆపని చేయవలసిన విధి, బాధ్యత మనమీద వున్నది. ఈ సంస్థకు లక్షరూపాయలిస్తున్న దాత శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డిగారు కూడా దీనికి సంతో షంగా సమ్మతించగలరనే మా నమ్మకం.

చేకూరిన సిరిని ప్రజాభ్యున్నతికి సద్వి నియోగంచేస్తూ ఆదర్శప్రాయులౌతున్న శ్రీ లక్ష్మీనరసారెడ్డిగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము.

పాపిరెడ్డిగారు కాంగ్రెస్‌లో చేరుతారా?

శాసనమండలి సభ్యులు శ్రీ బెజవాడ పాపిరెడ్డిగారు కాంగ్రెస్‌లో చేరుతారని,తన యీ వుద్దేశ్యాన్ని శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి గారికిగూడా లేఖద్వారా తెలియజేశారని నమ్మకంగా తెలుస్తున్నది.

తండ్రి స్వతంత్రపార్టీలో, కుమారుడు కాంగ్రెస్‌లో వుండడం, ఆ కుటుంబ రాజ కీయ పరిణతకు నిదర్శనంగా వుండగలదు. యువకుడు, ప్రగతిశీలమైన భావాలుగల శ్రీ పాపిరెడ్డిగారి కాంగ్రెస్ ప్రవేశానికి సంతోషిస్తున్నాము.

ఆత్మకూరు సమితి

ఆత్మకూరు బ్లాకును పంచాయతీ సమితిగా మారుస్తూ ప్రభుత్వం వుత్తరువు చేసింది.

ఈ సమితి 6 మంది సభ్యుల కో-ఆప్షన్ 30-3-60 తేది; ప్రెసిడెంటు, వైస్‌ప్రెసి డెంట్ల ఎన్నిక 5-4-60 తేదిని జరుగుతవి.

శ్రీ జి. సి. కొండయ్యగారు కాంగ్రెస్‌లో చేరే ప్రసక్తి వున్నదికాబట్టి సమితి ఎన్నిక లలో పోటీలేకుండడం దానికి తోడ్పాటు కరంగా వుండగలదు. ఇరువురూ ఏకగ్రీవ ఎన్నికకు ప్రయత్నించాలని కోరుతున్నాము.

పాలపొడి దొంగతనం

9, 13 తేదులలో రెడ్‌క్రాస్‌వారికి చెం దిన పాలపొడిడబ్బాలు, ప్యాకెట్లు సుమారు 156 చోరగ్రస్తమైనవట. చెంగన్న కాలనీ యం బాలుర కపాడిపాళానికి చెందిన కాం తమ్మ అనే ఆమె నరసమ్మను దబ్బాలతో పట్టుకుని వదిలేశారట. టవున్‌పోలీస్ విచారణలో కోట లక్ష్మీనారాయణశెట్టి యింట్లో 6 డబ్బాలు, 6 ప్యాకెట్లు దొరికినవట. శెట్టిగారు పరారట. పోలిస్ ఇంకా దర్యాప్తు చేస్తున్నది.

పాలపొడి దుర్వినియోగ పురాణం చాల వున్నది. మరోసారి విన్నవిస్తాము.

తిరుపతిబస్ ప్రమాదం

కాళహస్తివారికి చెందిన ఏ. పి. యస్. 1531 తిరుపతిబస్సు, 12 తేది తిరుపతినుండి వస్తూ, వెంకటాచలం సమీపంలో మరోక బస్సును ఓవర్ టేక్ చేయడంలో చెట్టుకు గుద్దుకొని ప్రమాదానికి గురియై, పదిహేను మంది ప్రయాణీకులకు గాయాలు తగిలినవి. ప్రాణాపాయమేమీ లేవు. పాపం! డ్రైవరు విశ్రాంతి తీసుకుంటుండగా, ప్రమాద సమ యంలో బస్సును చెకింగ్ తోలుతుండినా డట! ప్రయాణీకుల ప్రాణాలతో యీ విధంగా చెలగాటాలాడడాన్ని కఠినంగా మాన్పించవలెను.

పెద్యాలు జాతుల సంఘం

ఆంధ్రరాష్ట్ర పెద్యాలుజాతుల సంక్షేమ సంఘ నెల్లూరుజిల్లాశాఖకు శ్రీ కోరాబత్తిన చిన్నయ్యగారు అధ్యక్షులుగా; శ్రీ సబ్బా స్వామిగారు వుపాధ్యక్షులుగా; శ్రీ యం. శ్రీరాములు కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

ప్రెస్‌వర్కర్ల మహాసభ

నెల్లూరుటవున్ ప్రెస్‌వర్కర్ల చతుర్థ వార్షిక మహాసభ 13 తేది శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన విజయవం తంగా జరిగింది. డాక్టరు రామచంద్రారెడ్డి - ధనెంకుల నరసింహం - గండికోట వెంకటే శ్వర్లు - పి. ఎతిరాజులు ప్రభృతు లుపన్యసిం చారు. శ్రీ ఎతిరాజులు అధ్యక్షుడుగా; శ్రీ ముక్కంటి కార్యదర్శి, నూతన కార్యవర్గం ఎన్నికైంది. తీర్మానవివరాలు మరువారం.

రోటరీక్లబ్బు

16 తేది సమావేశంలో క్రొత్త సంవత్స రానికి శ్రీ డి. యస్. రెడ్డి (శ్రీనివాసులు రెడ్డి) గారు అధ్యక్షులుగా; జి. బాలకృష్ణా రెడ్డిగారు వుపాధ్యక్షులుగా; ఇండియన్ బ్యాంకుఏజ.టు ఆర్. అయ్యర్ గారు కార్య దర్శిగా; యడ్లపల్లి వెంకటేశ్వర్లుగారు కోశాధి కారిగా; కె కృష్ణారెడ్డిగారు సార్జెంట్ ఎట్ ఆరమ్స్‌గా; డాక్టరు పి. సి. రెడ్డి, వివుకుల లక్ష్మీకాంతమ్మగారలు డైరక్టర్లుగా ఎన్నుకోబడ్డారు.

నెల్లూరు బజారు

పాత మొలగొలుకులు	పుట్టి	375- 0-0
క్రొత్త ,,	,,	345- 0-0
కొత్త జి. వి	,,	340- 0-0
బెల్లిపాతబియ్యం	100 సేర్లు	51-12-0
క్రొత్తబియ్యం	,,	45-12-0

లేబూరు కేసులో శిక్షలు

ఆరుమందికి రెండేసేండ్లు

2.10.59 తేది లేబూరులో జరిగిన రైటింగు, కో. శంకరరెడ్డి హత్యకు సంబంధించిన కేసు ను అడిషనల్ జిల్లా సెషన్సుజడ్జి శ్రీ రామయ్యా చౌదరిగారు విచారించి, 18 తేది మధ్యాహ్నం తీర్పుచెప్తూ; దార్ల ఆదయ్య, దార్ల పెదవర దయ్య, దార్ల వెంకయ్య, ఉదయగిరి పెంచలయ్య, దార్ల కృష్ణయ్య, దార్ల లేవయ్యలకు ఇం.పి.కో. 147 సెక్షన్ క్రింద 6 మాసాలు; 149 తో కలిపి 325 సెక్షన్ క్రింద 1 సం॥; 149 తో కలిపి 304 సెక్షన్ క్లాజు2 క్రింద 2 సంవత్సర ముల శిక్షలు విధిస్తూ, వీటిని ఏకకాలంలో అనుభవించాలని నిర్ణయించారు. వీరందరూ తిక్కవరపు చంద్రారెడ్డిపార్టీకి చెందినవారు. వీరు చదువుసంధ్యలులేని బీదవారు కాబట్టి దుష్టులచేతుల లోబడి నేరంచేశారుకాబట్టి వారికి తక్కువ శిక్ష విధిస్తున్నానని జడ్జిగారు చెప్పారు.

ఈ కేసులోముద్దాయిలగు శ్రీ తిక్కవరపు చంద్రారెడ్డి, వారి కుమారులు రామానుజులు రెడ్డి, బాలకృష్ణారెడ్డిగారలు; చీకరెడ్డి రామ చంద్రారెడ్డి, కోడూరు నాగరెడ్డిగారలు నేరస్థలంలో లేనందున వారి మీదకేసు త్రోసివేస్తున్నానన్నారు. వీరి పక్షంగా మంత్రి శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ తిక్క వరపు రామరెడ్డి, శ్రీ గునుపాటి రామచం ద్రారెడ్డి వగైరాలిచ్చిన 'అలిబి' సాక్ష్యాలకు ఆధారంలేదని జడ్జి చెప్పారు.

ఇం. పి. కో, 307 క్రింద శ్రీ బేవిరెడ్డి రామచంద్రారెడ్డి, యరటపల్లి భాస్కరరెడ్డి వగైరా 18 మందిమీద మోపబడిన హత్యా ప్రయత్నపు కౌంటరుకేసునుగూడా విచారించి అందరు నిర్దోషులుక్రింద భావిస్తూ వారిని వదలివేస్తూ శ్రీరామయ్యచౌదరిగారు తీర్పు చెప్పారు.

త్రోసివేయబడ్డ హత్యకేసులు

తన భార్య సుబ్బమ్మ ఇతరులతో అక్రమ సంబంధం కలిగివుండని, దృశాలూరు పెద్దన పాలెం వాస్తవ్యుడు కసిలి నరసయ్య మరియు పురి సహాయంతో, తనభార్యను 8-12-59 తేది చంపి, బావిలో పడవేసినారన్న కేసును నెల్లూరుజిల్లా సెషన్సుజడ్జి శ్రీ సి. మురహరి రావు, విచారించి, యీ నెల 17 తేది తీర్పు చెప్తూ, ముద్దాయిలను నిర్దోషులుగా వదలి వేశారు. • • •

రాపూరు తాలూకా రాపూరు వాస్త వ్యులు అమరా రామయ్య, అమరా బ్రహ్మయ్య గారలు పుష్పవతమ్మ శీలాన్ని శంకించి కొట్టిబంధంతో ఆమెనొంతుమలిపి 6-12-59 తేది హత్యచేశారన్న కేసును, సెషన్సుజడ్జి శ్రీ సి. మురహరిరావుగారు విచారించి గత 4 తేది తీర్పుచెప్తూ కేసును కొట్టివేశారు.

రెండుకేసుల్లో ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ జి. సారంగపాణి, డిఫెన్సుతరపున ప్రముఖులు పి. శ్రీనివాసులు గారికి తోడుగా మెండటి కేసులో కోటారెడ్డి, రెండవకేసులో శ్రీ పంజేపరావుగారలు వాదించారు. —మావిలేఖరి.

25 తేది పత్రికలేదు

25-3-60 తేది పత్రిక 28 తేది ఉగాదిసంచికగా వెలువడుతుంది.

—మేనేజరు-జమీన్‌రైతు.

త్వరలో ప్రారంభం!

నిర్మల కాఫీబార్

… మా అంగడి మిద్దెపైననే …

వక్కపొడి రేట్లలో కొద్ది మార్పులు

స్పెషల్ వక్కపొడి	వీశ రూ.	13-00
స్పెషల్ కాఫీపొడి	పౌను	3-50
ప్లాంటేషన్ కాఫీపొడి	పౌను	3-25
హోటల్ బ్లెండెడ్ కాఫీపొడి	పౌను	3-25

వ్యాపారస్తులకు మంచి కమిషన్

అన్నిరకములైన ఫాన్సీసామానులు దొరకును.

నిర్మలా కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు

పండిత డి. గోపాలాచార్యులవారి

అరుణ

స్త్రీల టానిక్

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్ మద్రాసు

అహూజా హత్యానేరం

(12-వ పేజీ తరువాయి)

అహూజాతో యింకముందు మాధవని మాటయిస్తే తనను క్షమించగలవని తనభర్త అన్నట్లు సిల్వియా చెప్పింది. "నేను యింకా అహూజా మోహంలోవున్నందువల్లనే అలాటు చెప్పటకు వెరిచాను. ఈ ప్రశ్న నా భవిష్యత్ జీవితానికి సంబంధించింది కాబట్టి, ఆ క్షణంలో ఏమీ ధైర్యం చెప్పలేక పోయాను" అన్నది సిల్వియా.

దీని తర్వాత తలుపుబెల్ శబ్దం వినిపించిందని, సినిమాకు పోవటకు ప్రక్కింటి అమ్మాయి వచ్చిందని, నా భవితి యీ విషయం మరుసటిరోజు వుదయం మాట్లాడుకుందామని చెప్పాడని, తాను పిల్లలతో సినిమాకు పోయానని, సిల్వియా చెప్పింది. ఆ పరిస్థితుల్లో సినిమాకెట్లా పోయావనే ప్రశ్నకు ఏమీ ధానమిస్తూ, జరిగినదానినిమార్చి పిల్లలకు చెప్పడంకష్టంకాబట్టి పోయానన్నదిసిల్వియా.

అహూజా యింటికి తన భర్తతోను, పిల్లలతోను, పలుసార్లు పోయానని, తమ ప్రేమవ్యవహారం తానుచాలా

పిటా - అశోక

స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేత రక్త ప్రదరము - బుతుశూలలు - బుతు బద్ధము - నడుమునొప్పి - నిద్ర లేకుండుట - బలహీనము - మున్నగు గర్భాశయ వ్యాధుల పారద్రోలుటానికి బాగా పనిచేయును.

6 ఔన్సుల సీసా రూ. 2-50

12 „ „ 4-50

సి. ఆర్. గోపాల్,

ట్రంకురోడ్డు—నెల్లూరు

పసిరికలు - - కామెర్లు

భయపడపనిలేదు

★

డాక్టరు సి. రామయ్యంగారు,

రంగనాయకులపేట — నెల్లూరు.

పిఠాపురం శర్మగారి

తేలుమందు (రిజిష్టర్డు)

15 నిమిషములలో గుణము -

24 బిళ్లల సీసా రూ. 1-50. ఖర్చులు వేరు.

తేలుమందుడిపో - తణుకు

పశ్చిమ గోదావరి జిల్లా.

ఏలూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

S C. 669 of 57. E. P. 570 of 59.

శ్రీ కంచర్ల వెంకటరత్నం —వాది.

(1) పేరాబత్తుల రత్నమ్మ (2) కమ్మెల వెంకాయమ్మ —ప్రతివాదులు.

యీ నెంబరు డిక్రీ బాకీక్రింద 2-వ ప్రతివాది తాలూకు యీ దిగువ ఆస్తి పై కోర్టులో 4-4-60 తేదీ పకలు 11 గం॥ లగాయతు బహిరంగముగా యేలము వేయబడును.

1-వ లాటు: పశ్చిమగోదావరిజిల్లా ఏలూరు తాలూకా, యేలూరు సబు డి॥ పోలంగి గ్రామంలోని (1) సర్వే నెం 309 రు యి 4-76 సెంట్లలో వుత్తరం యి 2-20 ట్లు జిరాయితీ పల్లం (2) సర్వే నెం 529,1 రు యి 3-83 ట్లలో శ్లేటి భూమి. సదరు రెండుఆయిటములు వకలాటుగా 31-5-57 తేదీ గల బట్టు వెంకటసుబ్బమ్మ గారికి వున్న రూ. 5000/- లు ఆస్వాధీన తనఖా దస్తావేజు బాకీకిన్నీ, బట్టు వనకొండలరావు (మైనరు గా॥) తల్లి, తల్లి అంటె పెదవెంకమ్మ పేంట 11-12-57 తేది రూ. 1500/- లకు, 2-వ ప్రతివాది వ్రాయించియిచ్చిన ఆస్వాధీనం తనఖా దస్తావేజు బాకీకిన్నీ లోబడి యేలము కాబడును.

1-వ అయిటం: పై శిస్తు రూ. 25/- లు.

2-వ అయిటం: పై శిస్తు రూ. 18/- లు.

1, 2 అయిటములు వక లాటుగా, వాటి శిస్తులు రూ. 25/- లు.

Upset Price Rs 50/-. Subject to mortgage.

2-వ లాటు: 3-వ అయిటం సర్వే నెం 308 రు యి 0-80 ట్లు జిరాయితీ పల్లం శిస్తు రూ. 5/-. 2-వ లాటు వాటి శిస్తులు రూ 200/- లు. Upset price రూ. 800/- లు. పై రెట్టి లావాదేవీలు లేవు. 1 to 3 అయిటములందు, 2-వ ప్రతివాదికి సంపూర్ణ హక్కు భుక్తములు కలవు. యితర లావాదేవీలు లేవు.

—బు. కు. సు. నరసింహం-వాదిఅడ్వకేటు

★ ఇదీ లోకవృత్తం ★

(3-వ పేజీ తరువాయి)

కులు ఆ మార్గాన్ని పాశ్చాత్యసైనంతవరకు తప్పించి, ఇతర రంగాలలో తమ బలాబలాలను చూపుతున్నారు. ఆర్థికరంగాలలో "ఆర్థిక ప్రవేశం" గొప్పది.

దీని తాకిడిని మనం అనుభవిస్తూనే వున్నాము. మనకు లోకోద్ధారకత్వయం- దాని బృందావళి. అంతా సాయంచేస్తారు, దానిని జీర్ణంచేసుకుని, ఎవరిచేతికి చిక్కకుండా, మనయింటిని మనం చక్కబెట్టుకోగల శక్తిని అత్యధికంగా మనం సంపాదించుకోవలెను.

◆ ◆ ◆

అటంబాంబులు, హైడ్రోజన్ బాంబులు వగైరాల విషయం ఒప్పందంవద్దు గిప్పందం వద్దుపొమ్మంటాడు డాక్టర్ ఎడ్వర్డ్ టెల్లర్. "అటంబాంబు తండ్రి"అని ఈయన ప్రఖ్యాతి. జర్మను విజ్ఞాని, అమెరికాకు వినియోగపడి నాడు. అమెరికా శక్తివంతంగా వుంటూ, రహస్యంగా జరిగే ప్రేలుడు ప్రయోగాలను కనిపెట్టగల్గివుంటే అంతేచాలు నంటాడీయన.

ఈయన అభిప్రాయంలో ప్రపంచాన్ని కంట్రోల్ చేసే నైతిక—రాజకీయసంస్థ వుంటే గాని అణుశస్త్ర సమస్యలు పరిష్కారంకావు. ఆమాట నిజమేకాని, అది వచ్చేవరకూ జరుగవలసిన పనిఏమి?

లోకోద్ధారకులుభయులు భస్మాసురుని స్థితిలో వున్నారు.

◆ ◆ ◆

మొరాకోలో విపరీతంగా నష్టపరిచిన భూకంపం తాకిడి మాంటిరియల్ (కెనడా) నుండలు మాస్కో (రష్యా) వరకు తగిలిందట. లోకంలోని విజ్ఞానులెవ్వరూ భూకంపాలకూ, తుపానులకూ విరుగుడ్లు కనిపెట్టలేరా?

భూమిలోని లోలోపలి పాయల స్వభావాన్నీ, స్వరూపాన్నీ కనిపెట్టడానికి విజ్ఞానులు ప్రయత్నిస్తున్నారు. ఇందులోనుంచి భూకంపాలకు ఏమైనా విరుగుడు దొరుకుతుందో ఏమో?

యుద్ధాలతో, విప్లవాలతో భూమిని కంపింపజేయడానికి మేధావులు, రాజనీతి కోవిదులు చాలా కృషిచేశారు; ఆ అధ్యాయం ఇక ముగిసినట్లే భావించవచ్చును. యుద్ధం అంటే కంపరం పుట్టింది; విప్లవాలను మహా శాంతియుతంగా కలిగించవలెననే ఆలోచన కలిగింది.

ఇక చేయవలసింది ఈ భూమిని వాసయోగ్యంగా చేయడం. ఇంకా ఎన్నెన్ని గ్రహాలను కనిపెట్టినా, సృష్టించినా, ఈ భూమినే వాసయోగ్యం చేయవలెనని మానవుని జాతి విధి వెక్కిరిస్తున్నది. మానవుడా! మరేమంటావు?

◆ ◆ ◆

ద. ఆఫ్రికా జాత్యహంకారాన్ని నిరసిస్తూ, ఆ దేశపు వస్తు బహిష్కరణను ఒక ఉద్యమంగా సాగించిన బ్రిటిష్ లేబర్ పార్టీ కృషినిగూర్చి పాఠకులెరుగుదురు. ఆ ఉద్యమం ప్రారంభించి. బ్రిటనులో లాంక్ షైర్, హాల్ పురపాలక సంఘాలు ఇందులో పరీక్షవి. లేబర్ పార్టీకి సంబంధించిన సంస్థలన్నీ ఈ ఉద్యమాన్ని గట్టిగా బలపరచినవి.

బ్రిటిష్ లేబర్ పార్టీ ఎన్నికలలో ఓడినందువల్ల లోకోపకారం ఎక్కువ కలుగుతున్నది.

—

శివారెడ్డి పద్యాలు

సంతాసం

పాతవ్యాయం, పురిటి పాపల్ని మారియుంచి
ఆసుపత్రివర్సు అమ్మకుంటె
పోలీసొస్తె తెచ్చి పోలీసుబంధించి
పత్రికల్లోరాస్తె పరితపిస్తి.

తపము పల్చుకారు, పుతవాపమంటారు,
పెళ్ళికావలిలకు ప్రెండ్స్కు తారు,
తిండితోకపాయిన యిండియా దేశలా
బిడ్డలంటె మొలా సుప్రిడ్డిసేను.

లంచమియ్యబల్లు లట్టాలపడబల్ల
ఎక్కబల్లకోర్టు, ఏదిబల్ల
ఈపిరాదదంల పురితంగ చేసిస్తె
చదువుపాముశ్చె పాకుతా?

చైనా ప్రధాని

మా ప్రధానమంత్రి మర్యాదలోపంగ
కమ్యునిస్టు రాస్తె మీకు కలుసుకేస్తె
యింతకేసితాము యిండ్యాకువస్తారు?
మాకె సిగ్గుసుంది మానాలోండి.

మంచివార్లువస్తె మర్యాదకెయ్యొచ్చు,
సత్కరించవచ్చు పకలమిచ్చి,
దుష్టపురుగులొస్తె దూరంగవుండాలి
తలకరిస్తె గొప్ప పాతకమ్మ.

చెన్నారెడ్డి

చెన్నరెడ్డివచ్చి చేరాడు దూరాడు
కాలుమోపినాడు కాంగిరేస్లొ;
రాజకీయదృష్టిలో రాజాజి పార్టీకి
పెద్దదెబ్బ; రెడ్డి పెంకిదీసి.

అతి పవిత్రమైంది ఆంధ్రకాంగ్రెసుసంస్థ
పాటిలేందివచ్చి పర్దుకోండి
కేటులెంచి చార్జి సెట్టింపుకేస్తాము
మించిపోతెమైను, మీకె లాసు.

కేరళ ముఖ్యమంత్రి

"పిళ్ళె" ముఖ్యమంత్రి పి. యస్. పి. కేరళ్లో
హైకమెండు నెహ్రూ ఆర్డరండి;
పాతకాంగ్రెసోడు ప్రాయమ్మ జోయినోడు
నష్టమేమి వుణ్ణి లాష్టభావ్సు.

గట్టుకెక్కినాము గండమ్మ గడిచింది,
తప్పాయింది చావు, యిక్కడింక
ఎవరుమంత్రులైన ఏమైనకరవాల
భయమేమి పచ్చెబాధలేదు.

ప్రధాని హెచ్చరిక

(3-వ పేజీ తరువాయి)

ఢిల్లీ పత్రిక వ్రాస్తున్నది. ప్రధానివద్ద వున్న ఎందరో మంత్రులకు సంబంధించి అవినీతి ఆరోపణలున్నవట. ముఖ్యమంత్రుల మీదనే తీవ్రమైన ఆరోపణ లొస్తున్నప్పుడు, వారే అవినీతికి ఆటకులు కాలేకపోయినప్పుడు, యిక వారు తమ సహచరులమీద ఏమిచర్య తీసుకోగలరో సందేహమే.

ఈ వివాదాన్ని చేసి, కాంగ్రెస్‌కు అప్రతిష్ట తేకూర్చారని ఆ క్రోధంతో, కొందరు కాంగ్రెస్ నాయకులు దేశముఖ్ దంపతుల మీదనే ప్రతి ఆరోపణలు చేస్తున్నారట. దేశముఖ్ అధ్యక్షులుగావున్న యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్; శ్రీమతి దుర్గాబాయ్

ఒక్కరాత్రి 14 వేల ఎలుకల సంహారం!

మధ్యప్రదేశ్‌లోని పంధుర్న పట్టణంలో ఎలుకల బాధ ఎక్కువై పోయింది. వీటినుండి పౌరులకు ఎట్లయినా విముక్తి కల్గించాలని ఆ పురపాలకసంఘం నిర్ణయించుకున్నది. ఒకరోజు గోధుమపిండిలో పాషాణం కలిపిన పొట్లాలు ప్రతియింటికి పంచింది. అవసర సూచనలతో. అందరూ వాడారు. తెల్లవారి చచ్చిన ఎలుకలన్నిటిని సేకరిస్తే వాటిసంఖ్య 14 వేలయింది. అన్నిటిని ఒక గుంటలోవేసి సామూహిక అంత్యక్రియలకార్యక్రమాన్ని మున్సిపాల్టియే నిర్వహించింది!

పెత్తనంలోవున్న సంక్షేమ సంఘం నిధులు దుర్వినియోగమైనవనే ఆరోపణలు చేస్తున్నారని తెలుస్తున్నది. అవినీతిని అరికట్టుటకు యిలాంటి ప్రతి ఆరోపణలు మార్గం కాదు. తెంగుదూరు కాంగ్రెస్ తీర్మానించినట్లయితే, పెద్ద పదవులలోవున్న కాంగ్రెస్ వాదులనుగూర్చి నిష్పాక్షిక విచారణ జరిపి, అవినీతికి ఆస్కారమున్న సందర్భాలలో కఠినంగా చర్యతీసుకొని, కాంగ్రెస్‌ను ప్రక్షాళనం గావించగలిగితే పరిస్థితి నిలుస్తుంది. ప్రధాని శ్రీ నెహ్రూ అంతరంగికంగానైనా యీ పనికి పూనుకుంటే కాంగ్రెస్‌కు, దేశానికి ఎంతో మేలు జరుగుతుంది.

—

పంచాంగం

శుభకార్యాది ముహూర్తములు లేవు

మార్చి 20 తేదీ మొదలు ఏప్రెల్ 3 తేదీ వరకు ముహూర్తములు లేవు.

శార్వరి ఆరంభం

మార్చి 28 తేదీ సోమవారం నుండి శార్వరి సంవత్సరము.

మార్చి తిధులు

19 శని	సప్తమి	రా 2-32 గం. వ.	
20 ఆది	అష్టమి	రా 11-55 గం. వ.	
21 సోమ	నవమి	రా 9-23 గం. వ.	
22 మంగళ	దశమి	రా 7-00 గం. వ.	
23 బుధ	ఏకాదశి	సా 4-55 గం. వ.	
24 గురు	ద్వాదశి	మ 3-8 గం. వ.	
25 శుక్ర	త్రయోదశి	మ 1-46 గం. వ.	

— నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

—

డోను డి. ము. కోర్టులో

S. C. No. 109 of 1959.

E. P. No. 9 of 1960.

ఆర్. పెద్దనాగిరెడ్డి ... —వాది.

ఎ. వెంకటస్వామిశెట్టి —ప్రతివాది.

— వేలం ప్రకటన —

ప్రతివాది తాలూకు డోంబాయు గ్రామం పొలములోని సర్వే నెం. 380 రు, పైరు. 8-67 ట్లు. [ఫు] సంపుటు 21-4-60 తేదిన పై కోర్టులో యేలము వేయబడును. కావలసినవారు పాటలు చేయవచ్చును.

— యమ్. కృష్ణమాచార్లు,
వాది అడ్వొకేటు.

*** ఇతర జిల్లాలు ***

(4వ పేజీ తరువాత)

గుంటూరు జిల్లాలో మద్యనిషేధ కేసుల విచారణ

గుంటూరుజిల్లాలో మద్యనిషేధ కేసుల విచారణ సమస్య పెద్దదిగా అయింది. పగటున రాత్రుళ్ళు నూరుసంఖ్యన పోలీసులు మద్యనిషేధ కేసులు పెడుతున్నారు. మార్చి ఒకటవ తేదీనాటికి 10,348 మద్యనిషేధ కేసులు విచారణ జరుగవలసి వున్నవి. జనవరిలో 2,974 కేసులు, ఫిబ్రవరిలో 2,815 కేసులను పట్టుకున్నారట. అందువల్ల త్వరితంగా యీ మద్యనిషేధ కేసులను పరిష్కరించడానికి గుంటూరు జిల్లాలో "సంచార కోర్టులు" ఏర్పాటు చేయాలని గుంటూరుజిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ టి. పొన్నయ్యగారు ప్రభుత్వానికి ఒక క్రొత్త పథకాన్ని రూపొందించారు. ఈ పథకాన్ని ప్రభుత్వం అంగీకరిస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు.

జిల్లాలోని ప్రతి పోలీసుస్టేషనులో ఒక "ఎంక్వయిరీ ఆఫీసు" తెరువబడబోతున్నది, ఆ ఆఫీసుల్లో ఒక కానిస్టేబిల్ వుంటాడని, అతనక్కడ కేసువివరాలు క్లుప్తంగా ఒక పుస్తకంలో వ్రాసి, ఫిర్యాదుచేసిన వారికంతకం అందులో చేయించుకుంటాడనికూడ శ్రీ టి. పొన్నయ్యగారు తెలియజేశారు.

భద్రాద్రి ఆలయోద్ధరణకృషి

భద్రాద్రి ఆలయ ఉద్ధరణ కృషి కోసం, దేవాదాయ శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి, రామాలయ ఉద్ధరణసంఘ సభ్యులు (35 మంది) భద్రాచలంలో ఏప్రిల్లో వారం రోజులపాటు మకాంచేయబోతున్నారు. ఆలయాన్ని ఏవిధంగా బాగుచేయాల్సిందీ పరిశీలిస్తారు. మంత్రి శ్రీ చంద్రమౌళిగారు రు. 10 వేలు, రామాలయానికి విరాళమిచ్చారట. భద్రాద్రి ఆలయోద్ధరణకు రు. 12 లక్షలు వసూలుచేయాలని వారు తీవ్రంగా కృషి చేస్తున్నారు.

గోదావరిగట్టు కోయకుండా రాతికట్టడం కట్టించడానికి తక్షణం పూనుకోకపోతే భద్రాద్రి రామునికి గోదావరి పాలయ్యే ప్రమాదమున్నదని దేవాలయ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్యగారు హెచ్చరిక చేస్తున్నారు. లక్షరూపాయల ఖర్చులతో రాతికట్టడం కట్టే పథకంకూడ రూపొందించబడివుంది.

ఈసంవత్సరం శ్రీరామనవమి ఉత్సవాలకువచ్చే యాత్రికుల సౌకర్యార్థమై ఏర్పాట్లు జరుగుతున్నవి. హైదరాబాదు, విజయవాడనుంచి ప్రత్యేకంగా బస్సులు నడుపుతారు.

ఒంగోలులో తారురోడ్లు

పట్టణంలో తారురోడ్లు వేయించడానికి రు. 24150 రుణం మంజూరు చేయవలసినదిగా తాము పెట్టుకున్న దరఖాస్తును పునఃపరిశీలించాలని, యిటీవల ఒంగోలు పురపాలకసంఘం సమావేశమై, రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది.

గోవవైద్యశాలలో కుటుంబ నియంత్రణ కేంద్రాన్ని నెలకొల్పాలనికూడ నిశ్చయించారు. పన్నులభారం అధికంగా వున్నందువల్ల, రజక, మంగలి, కుట్టుపని వగైరా వృత్తులవారిమీద పన్ను విధించకుండా మినహాయింపు చేయుటకు, ప్రభుత్వాన్ని కోరాలనికూడా మున్సిపాలిటీ నిశ్చయించింది.

* * *

ఈ నెల 9 తేది బస్సుస్టాండులో లారీ దర్బి సుద్దుకున్నందున శ్రీ టి. వీరన్న అనే వ్యక్తి అక్కడికక్కడ మరణించారు.

డ్రైవర్‌ను అరెస్టుచేసి, పోలీసు దర్యాప్తు చేస్తున్నారు.

నిడుబ్రోలు కళాశాల బీదవిద్యార్థుల సహాయనిధి

శ్రీ పాములపాటి బుచ్చినాయుడు కళాశాల అధ్యాపక – విద్యార్థి – విద్యార్థినులు కలసి, బీదవిద్యార్థుల సహాయనిధికి రు. 1200 లు సేకరించారు. ఈ సందర్భంలో శ్రీమతి టి. కె. కె. కుమారి బి. ఏ., శ్రీ గోగినేని శ్రీమన్నారాయణ బాగా కృషిచేశారు. ఈ మొత్తమునకు సమానంగా యూనివర్శిటీ వారిచ్చే మొత్తమునుకలిపి 1960–61 విద్యాసంవత్సరంలో బీదవిద్యార్థులకు పంచిపెట్టాలని, ప్రిన్సిపాల్ శ్రీ గుర్రం సుబ్బరామయ్య, శ్రీ బుచ్చినాయుడుగార్ల అధ్యక్షమున ఏర్పడిన "బీదవిద్యార్థి సహాయనిధి సంఘము" వారు తీర్మానించారు. ఈ సంఘంకృషిని యిటీవల కళాశాల వార్షికోత్సవ సందర్భంలో శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారు కూడ ప్రశంసించారు.

—

ఆంధ్ర శాసన సభ

[4 వ పేజీ తరువాత]

దానికి; 1960 ఏప్రిల్ నుంచి గ్రామాలలో రోడ్లపథకాలను జిల్లాపరిషత్తులకు అప్పగించడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రణాళికాశాఖామంత్రి వెల్లడిచేశారు. రు.60–70కోట్ల కేటాయింపుతో పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తులకు 'స్థానిక పథకాలు' తయారు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు. రు. 509 కోట్ల 21 లక్షలతో ఆంధ్రప్రదేశ్ కు తృతీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదా తయారుచేయబడిందన్నారు. తక్కావీబుణాలు, నీటిపారుదల బుణాలు, ఎరువులబుణాలు వగైరా అన్నిరకాల అప్పులను పంచాయతీసమితులద్వారా యిచ్చే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కూడా చెప్పారు. సమాజాభివృద్ధి, జాతీయ విస్తరణ కార్యక్రమంలో పథకాలకంటే పరిపాలనా యంత్రాంగానికే హెచ్చుగా వున్న వ్యయాన్ని, దుబారాను తగ్గించడం, కేటాయించిన నిధులలో మురిగిపోకుండా చూడడం ఎంతేని అవసరం.

ఆరోగ్య భీమాపథకం

వైద్య ప్రజారోగ్యశాఖలకు రు. 7 కోట్ల 44 లక్షల పద్దులను ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజా ప్రతిపాదించారు. ఈ శాఖల డిమాండ్లపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ప్రభుత్వం ఆరోగ్య భీమాపథకాన్ని తయారుచేస్తున్నదనీ, దానిని యీ ఆర్థిక సంవత్సరమే ప్రవేశపెట్టగలమనీ, ఈ పథకం అమలుకు ప్రయివేటు డాక్టర్ల సహాయం తీసుకోగలమనీ అన్నారు. మహాదినిలో ధానికి ప్రభుత్వం త్వరలో ఉద్యమం ప్రారంభిస్తుందన్నారు. ఒకటి విశాఖపట్టణంలో, మరొకటి హైదరాబాదులో రెండు పిల్లల వైద్యకేంద్రాలు, విజయవాడలో 500 పడకలతో ఆస్పత్రి ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని, హైదరాబాదులో ప్రత్యేకంగా మెడికల్ స్టోర్సు ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు శ్రీ రాజా తెలియజేశారు. శ్రీ రాజాగారి ఉత్సాహంచూస్తే వారి హయంలో సోషలిస్టు సిద్ధాంతాలంటేనే ఎడ్లారిపట్లు లేదు.

ఇంజన్లు, ట్రాక్టర్లకు రు 1 కోటి 47 లక్షల అప్పులు

వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి, రు. 3 కోట్ల 13 లక్షల పద్దును ప్రతిపాదిస్తూ, ఇంజన్లు, ట్రాక్టర్లు వగైరాలు కొనడానికి యీ సంవత్సరం రు. 1 కోటి 47 లక్షల 30 వేలు అప్పులు రైతులకు యివ్వదలచినట్లు తెలియజేశారు. రు. 30 లక్షల విలువగల ట్రాక్టర్లు, బుల్ డోజర్లను ప్రభుత్వం దిగుమతి చేసుకోంటున్నదని చెప్పారు. వచ్చే సంవత్సరం అదనంగా 5 లక్షల 94 వేల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యే అవకాశం కలదని అంచనావేశారు. అధికాహారోత్పత్తి పథకాల అమలు విషయంలో ప్రభుత్వానికి సలహాలు యివ్వడానికి "రాష్ట్ర ఉత్పాదక మండలి"ని ఏర్పరచాలని ప్రభుత్వం సంకల్పించినట్లు వ్యవసాయ మంత్రి వెల్లడిచేశారు.

వచ్చే ఏడాది పన్నెండు సహకార వ్యవసాయ సంఘాలు

సహకారశాఖా మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు 1960–61 సంవత్సరంలో 1 లక్ష 94 వేల వ్యయంతో మరో పన్నెండు సహకార వ్యవసాయ సంఘాలు స్థాపించదలచినట్లు, సహకారశాఖ పద్దును ప్రతిపాదిస్తూ, వెల్లడించారు. సహకార వ్యవసాయానికి ముందు తొలిచర్యగా రాష్ట్రంలో సేవాసహకార సంఘాలు సమర్థవంతంగా పనిచేసేటట్లు చూడడానికి అవసరమైన చర్యలన్నీ గైకొన్నదని శ్రీ చంద్రమౌళిగారు చెప్పడమేకాని, సేవాసహకార సంఘాలు ఎక్కడా స్థాపించబడినట్లుగాని అవి పనిచేస్తున్నట్లుగాని కనుపించదు.

పరిశ్రమల అభివృద్ధికి 3వ ప్రణాళికలో రు. 120 కోట్లు

పరిశ్రమలమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, పరిశ్రమలపద్దును శాసనసభలో ప్రతిపాదిస్తూ రాష్ట్రంలో పరిశ్రమలువర్ధిల్లి, ప్రజలు సుఖసంపదలతో విలసిల్లాలని ఆకాంక్ష వెలిబుచ్చారు. రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికై తృతీయ ప్రణాళికలో రు. 120 కోట్ల వరకుపెట్టుబడి పెట్టవలసివస్తుందని; వ్యాపారస్తులు, పెట్టుబడిదారులు ముందుకువస్తే వారికి అన్నివిధాల ప్రభుత్వం సహాయపడుతుందని శ్రీ సుబ్బారెడ్డిగారు హామీయిచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వరంగంలో, ఔషధాలు, న్యూస్‌ప్రింట్, కార్బొనైజేషన్ ప్లాంటు - మూడు పెద్దపరిశ్రమల స్థాపనకు కేంద్రం సమ్మతించినట్లు వెల్లడించారు.

—

నెల్లూరు సబుజడ్జివారి కోర్టులో

D. O. P. 112 of 46. E. P. 80 of 59.

శేషసాని అదెప్పనాయుడువగైరా—D. Hs.

(1) ఉచ్చూరు వెంకట కృష్ణమాచార్యులు (died) వగైరాలు —J. Ds.

(28) ఉచ్చూరు ఆత్రేయఆచారిగారికి:- పై ఇ. పి. లో ఆడుమానము అర్జీ యీలము కొంచూ డిక్రీహోల్డర్లు అమలు దాఖలు చేసినందుకు యీలము ప్రకటన నిర్ణయించుటకు, నీకు నోటీసు నిమిత్తం ఫిట్టిస్టూ కెడ్ పర్వీసుద్వారా 23–3–60 తేదికి వాయిదా వేయబడి యున్నది. సదరు తేది పగలు 11 గం॥కు నీవు పై కోర్టుహాజరై నీ సంజాయిషి చెప్పకోవలయును.

—యం. వి. సంజీవయ్య, వాదుల అడ్వకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

S. C. 272 of 51. E. A. 1041 of 59.

కె. యస్. దేవరాజగాంధిగణి —వాది. D. H. R.

రావినూతల అంజనేయులు —ప్రతివాది. J. D.

యీ నెంబరు డిక్రినిబట్టి అమలు నిమిత్తం వాది దరఖాస్తు దాఖలు చేసినందుకు మీకు హేతువు నోటీసు నిమిత్తం 31–3–60 తేదికి వాయిదా వేసియున్నారు. గాన ఆక్షేపణలు వున్నయెడల ఆ రోజు పగలు 11 గం॥కు పై కోర్టువారియెదుట హాజరై తెలుపుకోవలెను.

—పి. వి. నరసింహారావు-వాదిఅడ్వకేటు

నెల్లూరు సబ్ కోర్టులో

S. O. No. 130 of 1959.

రామిరెడ్డి వెంకురామిరెడ్డి —వాది.

హాఫీజాన్నీ సాహెబా (వంఫ్) వ్యాకీబీబీ సాహెబా - W/o Md. అబ్దుల్ ఖుద్దూస్ సాహెబు - సాకిన్-జ-దావీధి - నెల్లూరు. —ప్రతివాది.

యీ నెంబరున వాది నీమీద ప్రోనోటు బాకీని రాబట్టుకొను నిమిత్తం దావా వేసియున్నాడు. గాన నీకు ఏమైనా ఆక్షేపణలున్న యెడల 4–4–60 తేది పగలు 11 గం॥కు పై కోర్టువారియెదుట హాజరై తెలుపుకోవలెను.

—పి. వి. నరసింహారావు-వాది అడ్వకేటు

అమలాపురం డి. ము. కోర్టులో

O. S. 225 of 57. E. P. 333 of 59.

వెదుళ్ళపల్లి సత్యనారాయణమూర్తి—వాది.

చింతపల్లి సత్యనారాయణమూర్తి వగైరాలు —ప్రతివాదులు-(J. Ds.)

ఈ నెంబరు తఃఖా డిక్రికాక్రిందను ప్రతివాదులు (J. Ds) తాలూకు తఃఖా స్థిరాస్థి పై కోర్టువారి యెదుట 18–4–60 తేదిన పగలు 11 గం॥కు యీలము వేయబడును.

— వేలముఅయ్యే ఆస్తివివరం —

అమలాపురం సబు రిజిస్ట్రారులో చేరిన నేదునూరు గ్రామము తా॥ జిరాయితీ పల్లం కి సర్వే నెం. 474 రు, పూరా య 3–98 ట్లు భూమిన్ని, ఇందలి నానాఫల వృక్షములు సహాయన్నూ.

—అనుపిండి వెంకట్రావు-వాదిఅడ్వకేటు

రాజాం డి॥ ము॥ కోర్టులో

O. S. 210 of 59. E. P. 631 of 59.

పోట్లూరు అప్పలనరసింహులు —వాది-(D. H.)

బొండాడ దివాకరరావు (ఫుర్ఫ్) వాని వగైరాలు (మై॥ గా॥) రాజ్యలక్ష్మి వగైరాలు —ప్రతివాదులు-(J. Ds)

వాదికి యీ నెంబరు డిక్రీప్రకారం రావలసిన యీలం వారంటు మొత్తం ఖర్చులకు గాను బొండాడ విశ్వనాథం తాలూకు ప్రతివాదులు Hands లో వున్న కటుంబాస్తులు శ్రీకాకుళం డి॥ పాలకొండ తా॥ పాలకొండ గ్రామంలోని కోమటిపేట తూర్పు కొండిలో [తూ–ప] 80 మూరలు [ఉ–ద] 6 మూరలు కొల్తలుగల పంచాయతీకోర్టులో నె 537 రు కలిగి వున్న పెంకుటియిల్లు - నికరం 1వ లాటుగా రూ. 1500/- లు సర్వాసుపాటతో సున్నా - డిటో తాలూకా బూర్జిగ్రామము లోని సర్వే నె 318, 337 ల్లు య 9–01 ట్లు భూములలో సమిష్టి ½ వంతు య 2–25½ ట్లు యిజాం పల్లం 2వ లాటుగా రూ. 2300/- సర్కారుపాటతోనున్న 18–4–60 తేదిన పై కోర్టు వారి యెదుట పగలు 11 గంటలకు యీలము వేయబడును.

—వై. వి. హనుమంతరావు-అడ్వకేటు.

గూడూరు వార్తలు

*** మా విలేఖరి ***

హైస్కూలు వార్షికోత్సవం

జిల్లా పరిషత్తు హైస్కూలు వార్షికోత్సవము, సాంస్కృతిక వైజ్ఞానిక కళోత్సవములు ఫిబ్రవరి 29, మార్చి 1, 2 తేదులలో వైభవోపేతంగా జరిగినవి.

తొలినాటి సభకు శ్రీ డి. యస్. రెడ్డి గారు అధ్యక్షత వహించారు. నెల్లూరు ట్రెయినింగు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు ప్రారంభోపన్యాసం చేశారు. హెడ్మాస్టరు శ్రీ మారం శంకరయ్య గారు సదస్యులకు స్వాగతమిచ్చారు.

విద్యార్థులు జ్ఞానపిపాసులుగా వుండాలెగాని, రాజకీయాలలో కలుగూర్చుకూడదని సభాధ్యక్షులు శ్రీ డి. యస్. రెడ్డిగారు హితవు చెప్పారు. "పూర్వపుటౌన్నత్యాన్ని స్మరిస్తూ మనం నిర్జీవస్థితిలో వుండడం లజ్జాకరమైన విషయం. ఈనాడు విద్యార్థులలో అవినీతి లేదుగాని, అల్లరి మాత్రం ప్రబలింది. ఇటు చదువులోగాని, అటు ఆటపాటలలోగాని పరాకాష్ఠనందకే విద్యార్థులు సోమరితనం పాలౌతున్నారు. ఇది దేశానికి అనర్థదాయకం. తమ అభిరుచిగల ఏ వృత్తిలోనైనా విద్యార్థులు నేర్పుపొందుటకు దీక్షవహించాలె. నాగరికత, సంస్కృతి అలవరచుకొని అన్ని రంగాలలో వారే పైచేయి అనేటట్లు విద్యార్థులు కృషిసల్పాలె" అని తన అనర్గళ వుపన్యాస ధారతో వుద్బోధించారు శ్రీ గోపాలకృష్ణమూర్తిగారు.

రెండవనాటి కార్యక్రమం నెల్లూరు సంస్కృత కళాశాల ప్రధానాచార్యులు శ్రీ ఊడాలి సుబ్బరామయ్యగారి అధ్యక్షతన జరిగింది. గోగినేనివారి ఆస్థానకవి శ్రీ బులుసు వెంకటరామమూర్తిగారు అష్టావధానం చేశారు. శ్రీ మదివర్తి కొండమాచార్యులు గారు కవిని సదస్యులకు పరిచయం చేశారు. హెడ్మాస్టరు శ్రీ శంకరయ్యగారు రామమూర్తిగారిని దుశ్శాలువతో సత్కరించారు. "శ్రీధర మాంకం", "మనిపూజ", "ఇంటర్వ్యూ" నాటికలు ప్రదర్శింపబడినవి.

జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునంగారి అధ్యక్షతన మూడవనాటి కార్యక్రమం జరిగింది. హెడ్మాస్టరుగారు ప్రసంగిస్తూ మైకా కేంద్రంగా గూడూరు దినదినాభివృద్ధి నందుతున్నదని, ప్రభుత్వ కార్యాలయాలు, కర్మాగారాలు అనేకం నెలకొంటున్నవని, విద్యార్థుల సంఖ్య హెచ్చుతున్నదని, అన్ని రంగాలలో అభివృద్ధివున్నా, పాఠశాల మాత్రం యథాతథంగానే నిలబడివుందని, పట్టణంలోని శ్రీమంతులు హైస్కూలు భవన నిర్మాణానికి వుదారంగా ముందుకురావాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యస్. వెంకటరాజాగారు యీ హైస్కూలు త్వరలో హాయ్యర్ సెకండరీ స్కూలు కావాలనే ఆకాంక్ష వెలిబుచ్చారు.

విచిత్ర వేషధారణ, దృష్టి బొమ్మలు, నాటకం నాటికల ప్రదర్శనానంతరం, బహుమతుల ప్రదానం జరిగింది.

సంస్కృతి సమ్మేళనం

7 తేది శ్రీ వి. వి. కృష్ణయ్యగారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మార్చి సంవత్సరానికి శ్రీ ఉద్భుకంటి సురేంద్రనాథ్ గారిని అధ్యక్షులుగా; శ్రీ డి. వి. శేషయ్యగారిని కార్యదర్శిగా ఎన్నుకున్నారు. సాహిత్య సభకు శ్రీ పొన్నలూరు కోటారెడ్డిగారు అధ్యక్షులుగా, శ్రీ పి. పి. రెడ్డిగారు కన్వీనరుగా వరింపబడ్డారు.

ఆంధ్రప్రదేశ్, మద్రాసునగర పరిమితంగా నాటక, నాటిక, ఏకపాత్రాభినయాలలో పోటీలు నిర్వహించుటకు నిర్ణయిస్తూ, దరఖాస్తులు 20—4—60 తేది లోగా కార్యదర్శికి పంపుకోవాలని కోరుతూ తీర్మానించబడింది.

తేనీటి విందు

మైకావ్యాపారార్థం విదేశాలకు పోతున్న శ్రీ పొన్నలూరు వెంగారెడ్డి (వీరరాఘవరెడ్డి గారి కుమారుడు), కె. గోపాలకృష్ణారెడ్డి ఎం. ఏ., (స్వర్గీయ ఏసుగ నరసారెడ్డి గారి అల్లుడు) గారల గౌరవార్థం, శ్రీ వెంకల సుబ్బరామిరెడ్డిగారు, 2 తేది పెద్ద తేనీటి విందునిచ్చి, వీడ్కోలు చెప్పారు. యువ ఎక్స్‌పోర్టర్లిద్దరూ క్షేమంగాపోయి లాభాలతో తిరిగి రావలెనని శ్రీయుతులు అనపల్లి సుబ్బరామరెడ్డి, యస్. సీతారాంసుందరులుగారలు ప్రసంగించారు.

రక్తదాన ప్రచారం

7 తేది న్యాయవాదుల సంఘ సమావేశంలో శ్రీ యస్. వి. నరసింహారావుగారు రక్తదానాన్నిగూర్చి వుపన్యసించారు. రోగార్తుల ప్రాణరక్షణకు దృఢకాయులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ధర్మమని శ్రీ నరసింహారావుగారు వుద్ఘాటించారు.

న్యాయవాద సంఘ కార్యదర్శి శ్రీ డి.వి. రమణయ్యగారు, నరసింహారావుగారి ఆదర్శ సేవను కొనియాడుతూ, నరసింహారావుగారు తన 'లాపుస్తక భాండాగారమును' ఈ సంఘానికిచ్చినందుకు ధన్యవాదము లర్పించారు.

ప్రచార వారము

ఇటీవల స్థానిక పోస్టల్ శాఖవారు ప్రచార వారోత్సవాన్ని విజయవంతంగా జరిపారు. శ్రీ సాకేపు దశరథరామరెడ్డిగారు అధ్యక్షత వహించారు. మునిసిపల్ ఛేర్మన్ శ్రీ పొన్నలూరు కోటారెడ్డిగారు యీ వుత్సవానికి ప్రారంభోత్సవం జరిపారు.

గూడూరు పోస్టల్ ఇన్స్పెక్టరు శ్రీ ఏ. మోహనరావుగారు ప్రచార వారోత్సవం జరుపుటలోని వుద్దేశ్యాన్ని వివరించారు. సభాధ్యక్షులు, గూడూరు పోస్టాఫీసులో 800 మందికి పైగా టైం డిపాజిట్లు ప్రారంభించినందుకు తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. శ్రీయుతులు సి. వి. కృష్ణయ్య, కాటికర్తి వెంకటశేషయ్య, బి. లక్ష్మీనారాయణయ్య, ఏ. పద్మనాభయ్యగారలు మాట్లాడుతూ, పెద్ద బజారులోని గాంధీ శిలావిగ్రహంవద్ద, రైల్వే స్టేషనువద్ద పిల్లర్ లెటర్ బాక్సులు పెట్టించాలని, ఆర్. యం. యస్. పనిచేయు కాలము పొడిగించాలని కోరారు.

ఈ వారోత్సవ సందర్భంలో నాయుడుపేట వాస్తవ్యులు శ్రీ డి. సి. శ్రీరాములుగారు ఏర్పాటుచేసిన పోస్టు స్టాంపుల ప్రదర్శనం చాల ఆకర్షణీయంగా వుండినది. ఈ ప్రదర్శనంలో ఈస్టు ఇండియా కంపెనీ, విక్టోరియా మహారాణి కాలంనాటినుండి, యీనాటివరకు వెలువడిన పోస్టు టిక్కెట్లు ప్రదర్శింపబడినవి.

— —

అభినందన
సందేశాలు
అందమైన కవర్లలో
అందచేస్తారు

శుభాకాంక్షలైనా, అభినందనలైనా.... టెలిగ్రాం ద్వారా పంపండి.

ఇలాంటి టెలిగ్రాములు అందమైన రంగు రంగుల కాగితంమీద, బొమ్మలు అచ్చువేసిన కవర్లలో అందచేయబడతాయి.

ఏ సందర్భానికైనా సరిపోగల కొన్ని నిర్ణీతమైన శుభాకాంక్షల సందేశాలు ఉన్నాయి.

సాధారణ అభినందనల టెలిగ్రాములకు కనీస రుసుము 50 న.పై, అటుపైన ప్రతి మాటకు 7 న. పై. చొప్పున వసూలు చేస్తారు.

డీలక్సు సర్వీసు

నిర్ణీత వాక్యంలో కాక, ప్రత్యేకంగా సందేశం పంపదలచేవారికి "డీలక్సు" టెలిగ్రాం సౌకర్యం ఉంది.

మీ ఇష్టంవచ్చిన సందేశం వ్రాసి "డీలక్సు" అని సూచిస్తే చాలును. ఇలాంటి టెలిగ్రాములను కూడా పైన చెప్పిన రంగుల కాగితంమీద వ్రాసి, అందమైన కవరులో అందచేస్తారు. మామూలు రుసుముకన్న 12 న. పై. మాత్రమే అదనంగా తీసుకుంటారు.

శుభాకాంక్షలు
సాధారణ/డీలక్సు
టెలిగ్రాం ద్వారా
పంపండి

తంతి-తపాలా శాఖ

DA 59/651

★★ పల్లెలు ★★

(5-వ పేజీ తరువాయి)

కులమత ప్రాంతీయభేదాలు లేకుండా 50 మంది విద్యార్థులు ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత తరగతులలో ప్రవేశించారు. ఇంటివద్ద చదువుకొనువారికి కూడా హిందీ ప్రచార శిక్షణాశాఖ ఒకటి ఏర్పాటు చేయబడింది. దీనిని స్థానిక మండలి కార్యదర్శి శ్రీ సుందరరాజన్ గారు నిర్వహిస్తారు. —టి. వి.

108 కోట్ల రామనామ అఖండ సంకీర్తన

కోవూరు తాలూకా ఇనమడుగు మహారామ క్షేత్రంలో, శ్రీ రామకృష్ణానందస్వాముల వారి ఆధ్వర్యమున, రేపు శ్రీరామనవమినుండి 12 సంవత్సరాలపాటు అవిరామంగా 108 కోట్ల రామనామ అఖండ సంకీర్తన జరుగుచుండట. ఇందు నిత్యదీక్షతో పాల్గొనువారికి భోజన వస్త్ర ఏర్పాటు గలదట. ఈ దైవ కార్యానికి సహాయపడేవారుంటే సంతోషముగా స్వీకరిస్తారు.

బల్లిపల్లి వీడ్కోలు

బదిలీఅయిన రివిన్యూ యిన్‌స్పెక్టరు శ్రీ యస్. వి. నారాయణరావు గారికి అల్పాహారవిందు, సన్మానసభలతో ఘనంగా వీడ్కోలిచ్చి పంపారు. పెక్కుమంది వక్తలు వారిఅభ్యున్నతిని ఆకాంక్షిస్తూ అభినందించిరి. —దస్తగిరిసాహెబ్.

సంగం, విరూరు బస్సులు

దాదాపు రెండూ ఒకేసారి బయలుదేరి పోతున్నందువల్ల ప్రయాణీకులకు చాల అసౌకర్యంగా వున్నది. సంగంబస్సు ఉదయం 6-30 కు; విరూరుబస్సు 7-30 కు బయలుదేరడం ఎంతో సౌకర్యం. బస్ యజమానులు, రోడ్డు రవాణాశాఖవారు యీ చిన్నమార్పును చేయవలెను. —పేరుతెలియని శ్రేయోభిలాషి.

పంచేడు పోస్టాఫీసు

కోవూరు తాలూకా పంచేడులో గత 25 తేది క్రొత్తగా పోస్టాఫీసు నెలకొల్పబడింది. శ్రీ మల్లవరపు చంద్రశేఖరం పోస్టుమాస్టరు. మాకు సౌకర్యం కల్గించిన పోస్టల్ శాఖకు కృతజ్ఞత. —చీమలవల్లి రామకృష్ణయ్య.

మహిమలూరు బస్సు

నెల్లూరు – మహిమలూరు బస్సు రేవూరు చీమలరోడ్డువరకు వచ్చి తిరిగిపోతున్నది. ఇది రాత్రి పూట ప్రయాణీకులకు చాల అసౌకర్యంగా వుంటున్నది. కావున బస్సును పూర్వంవరకు రానివ్వవలసిందిగా కోరుతున్నాము. —డి. కొండయ్యనాయుడు.

వెంకటాచలం స్థాయిసంఘాలు

29-2-60 తేది జరిగిన సమావేశంలో వివిధ స్థాయిసంఘాలకు యీ క్రింది సభ్యులు ఎన్నుకోబడినారు —

వ్యవసాయ :— బోగోలు నరసింహారెడ్డి, భువనగిరి వరదయ్య, దూబగుంట వాసయ్య, కసుమూరు వేణుగోపాలరెడ్డి, పోలిశెట్టి దశరథరామయ్య.

సహకారము :— కుంచి వెంకట సుబ్బయ్య, శేషిరెడ్డి సుందరరామిరెడ్డి, పాదర్తి కొండలయ్య, ఆదాల జనార్దనరెడ్డి, కొండ్రెడ్డి రామిరెడ్డి, కొమ్మి రామసుబ్బయ్య.

విద్య :— వి. వి. రామసుబ్బారెడ్డి, ఆళ్ళగడ్డ రామయ్య, మన్నమూరు రామచంద్రారెడ్డి, వాసిరెడ్డి శ్రీదేవమ్మ, బోరిని పెంచలయ్య, పొమ్మిరెడ్డి వెంకురెడ్డి.

రహదారులు :— పొదలకూరు వేణుగోపాలరెడ్డి, మనుబోలు నారపరెడ్డి, సుంకాల కృష్ణారెడ్డి, కొండ్లపూడి మస్తాన్‌కృష్ణారెడ్డి, చిట్టమూరు ఆదిశేషారెడ్డి, పెద్దిశెట్టి రంగనాయుడు.

ఆర్థిక :— రావూరు శివరామనాయుడు, కలిచేటి రామిరెడ్డి, డి. వి. సుబ్బారెడ్డి, పలుకూరు పిచ్చిరెడ్డి, కుందా కోదండరామిరెడ్డి, కోడూరు దశరథరామిరెడ్డి.

నెల్లూరు ఉపాధ్యాయులు

నెల్లూరు తాలూకా ప్రాథమికోపాధ్యాయసంఘ కౌన్సిల్ముఖ్యుల సమావేశం గత 28 తేది జిల్లాకేంద్రంలో శ్రీ యం. కృష్ణయ్యగారి అధ్యక్షతన జరిగింది. నూతన జీతాలు 1960 మార్చి ఆఖరులోగా ప్రతి ఉపాధ్యాయునికి అరియర్సుతోటి అందునట్లు చూడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ; ఉపాధ్యాయ ఫెడరేషన్ వారి మెమొరాండంలోని అంశాలను సమర్థిస్తూ; 1955 అరియర్సు రావలసిన యీ తాలూకా ఉపాధ్యాయులకు యీ నెలాఖరులోగా యిప్పించవలసిందిగా కోరుతూ; క్యాజువల్ సెలవును 15 రోజులుగానే వుంచవలసిందిగా కోరుతూ తీర్మానించబడింది. —కార్యదర్శి.

జనవాణి

(6 వ పేజీ తరువాయి)


అనంతరామయ్య, కె. వి. రమణయ్య, శర్మ వీరుమధ్యగల చతుష్కన్నావారే. ఎన్నికల విషయాలలో ఆరితేరినవారేగదా! మరి తెలియక చేశారంటే నమ్మేవారుంటారా!

ఎన్నికలు జరుగవలసినది మూడుసీట్లకు, నామినేషన్లు నాలుగు – మధ్యను బ్రాహ్మణులు, షెడ్యూల్డ్ కాంతారావు. రాజీ పేరుతో అనంతరామయ్య యింటిలో సమావేశమేర్పరచి కాంతారావును విరమించుకోమని చెప్పినారు. బ్రాహ్మణేతర కమ్యూనిస్టులందరి-ముఖ్యంగా పుట్టా నాగిరెడ్డి, కాంతారావు, సుబ్బరామయ్య గార్లకు కోపంవచ్చి కాంతారావును పోటీనుండి విరమించకుండా చేశారు. రాజీలో ఎట్లనో కాంతారావు, అనంతరామయ్య దయవల్ల, ఎన్నికయ్యారు రెండి.

శ్రీ అనంతరామయ్యగారు బోధించేది కమ్యూనిజం, ఆచరించేది కులతత్వం. దీనికి బహిరంగంగా ప్రచారం చేసేది ఎవ్వరో కాదు, కమ్యూనిస్టులే. తాను కులతత్వవాదిని కాదని శ్రీ అనంతరామయ్య రుజువుపరచలేదు.

నెల్లూరు —ఒక కమ్యూనిస్టు.

సంతృప్తిని సౌందర్యాన్ని రెంటినీ ఇవ్వగలరు



గుండాల
వెంకట సుబ్బారెడ్డి అండ్ సన్సు
నగల వర్తకులు
చిన్నబజారు — నెల్లూరు

వడ్లఅమ్మకానికి టెండరు నోటీసు

★ ★ ★

నెల్లూరుతాలూకా వరిగొండగ్రామం శ్రీ జనార్దనస్వామివారి దేవస్థానం తా॥ సుమారు 5 పుట్లు పెంటగోలంకుల ధాన్యమున్ను, ఆక్షేత్రగ్రామం శ్రీ బ్రహ్మేశ్వరస్వామివారి దేవస్థానం తా॥ సుమారు 9 పుట్లు పెంటగోలంకుల ధాన్యమున్ను వేరువేరుగా అమ్మబడును. సదరు ధాన్యం కొనుగోలుకు 30.3.60 తేది బుధవారం సా॥ 3 గం॥ వరకు సీల్డు టెండర్లు మాచే తీసికోబడును. టెండర్లు పెట్టువారు ముందుగా రూ. 100/- లు ధరావతు చెల్లించియుండవలెను. మిగత వివరములు మావల్ల తెలిసికోవచ్చును.

— రావూరు సామిరెడ్డి—ధర్మకర్త,
శ్రీ జనార్దనస్వామివారి దేవస్థానం.
—వరిగొండ గోపాలకృష్ణయ్య,
ధర్మకర్త,
శ్రీ బ్రహ్మేశ్వరస్వామివారి దేవస్థానం.
వరిగొండ.

చౌకచెట్లు వేలం!

★ ★ ★ ★

తమ్మినపట్నం గ్రామసమీపం బకింగుహామ్ కాలువమీద వున్న మైలు 87/7 to 89/1 వరకు కాలువకు పశ్చిమదిశ గట్టుయందు వున్న చౌక (సర్వీచెట్లను) సుమారు 2950 మొక్కలు, 30 అ. పొడవు, సామాన్య చుట్టుకొలత 18 అంగుళములు గలిగి 400 టన్నుల బరువుగల చెట్లను కృష్ణపట్నము ఫారెస్టు రహదారి బంగళా (కోనమల్ బంగళా) వద్ద 24-3-60 తేది గురువారము మధ్యాహ్నం 2 గం॥కు మైపాడు పి. డబ్ల్యు. డి. అసిస్టెంటు ఇంజనీరువారిచే బహిరంగముగా వేలం వేయబడును. వేలము షరతులు వగైరాలు, వివరములు వారి ఆఫీసువద్దగాని, నెల్లూరు పి. డబ్ల్యు. డి. యగ్జిక్యూటివ్ యింజనీరు (దక్షిణ) ఆఫీసువద్దగాని, పనిచేయు వేళలందుగాని తెల్సుకోవచ్చును. ముఖ్యమైన షరతు వేలంపాటతెగగానే పాటగొప్పంతా అక్కడే కట్టాలి.

—పి. యల్. నారాయణ,
అసిస్టెంటు యింజనీరు.
P. W. D మైపాడు. 5.3.60.

నెల్లూరు సబార్డినేటు జడ్జివారికోర్టులో

O. S. No. 54 of 1959.

ఆంధ్రబ్యాంకి లిమిటెడ్ వారు —వాది.

(1) పన్నూరు రెడ్డి సుబ్బరామిరెడ్డి (2) అ. చంద్రశేఖరరెడ్డి (3) అ. మధుసూదనరెడ్డి (4) అ. అశోక్‌కుమార్ రెడ్డి (5) అ. దశరథరామిరెడ్డి (6) అ. మహాలక్ష్మమ్మ వగైరా 3, 4 ప్రతివాదులు మైనర్లుఅయినందున గార్డియన్ తండ్రి పన్నూరురెడ్డి చంద్రశేఖరరెడ్డి - సాకిన్ - కోవూరు —ప్రతివాదులు.

పై దావా mortgage by deposet of title deeds ఇవ్వబట్టి వాదిరూ. 19296-92 న. పై. కు ప్రతివాదులమీద దాఖలు చేసియున్నందుకు 1 మొదలు 6 ప్రతివాదులకు నోటీసు నిమిత్తం పై కోర్టువారు 26-3-60 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు దావాకు ఏవైనా ఆక్షేపణలు వున్నయెడల సదరు ప్రతివాదులు పై తేది పగలు 11 గం॥కు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలెను. లేనియెడల వారిపై ఏకపక్షముగా దావా తీర్మానించబడును.

—అల్లాడి సుబ్రహ్మణ్యం,
వాదుల అడ్వకేటు.

Tender Notice

For Binding Works and Furniture Supply

* * * *

Sealed tenders are invited so as to reach the Secretary, Local Library Authority, Nellore (Dist. Educational Officer, Nellore) on or before 4 P. M. on 30—3—60 for the following items of work to the District Central Library Nellore and Branch Libraries in this Dist during 1959—60. The prescribed tender form and further particulars may be obtained on any working day from the Office of the Local Library Authority, Nellore (Dist Educational Officer, Nellore)

1. Binding of books of the Dist Central Library, Nellore and Branch Libraries in the Dist.
2. Supply of furniture to the Branch Libraries at Nellore, and Kota.

—S. VENKATARAJU,
Dist Eudcational Officer &
Secretary, Local Library
Authority - Nellore

నెర్వీటాల్

నరములబలహీనతకు - రక్తపుపోటుకు

బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల ద్రవ్యసంపుటిచే తయారుచేయబడినది. రొట్టె నరముల బలహీనతపైన పనిచేసి చక్కని దేహారోగ్యమొసగును. నిస్త్రాణ, నిస్సత్తువ, మలబద్ధకము, కాళ్ళు తీత, తలతిరుగుట, పాలుమాలిక, కాళ్ళు చేతులు మంటలు, తిమ్మిరులు, చెవిలో ధ్వని, సరిగా నిద్రపట్టకుండుట, సుఖవ్యాధి, ధాతునష్టము మొదలగువాని నన్నిటిని నిర్మూలించి, మంచికాంతిని, మనోల్లాసమును కలిగించుటలో యింతకు మించిన ఔషధము మరొకటి లేదు.

8 ఔ॥ సీసా 5—75 న. పై.

ఇండియన్ మెడిసిన్‌హౌస్
విజయవాడ.
బ్రాంచి: రాజవీధి — నెల్లూరు

గూడూరుబ్రాంచి:- నాగరాజు మెడికల్ స్టోర్సు

విజయవాడ సబు కోర్టులో

A. I. O. S. 116 of 1955.
E. P. 202 of 1959.

కోనేరుమూడి అన్నపూర్ణాదేవి —వాది.
పెదర్ల వెంకటరత్నంవగైరా —ప్రతివాదులు.

యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి 4-4-60 తేదిన పగలు 11 గం॥ లకు వేలము వేయబడును.

— షెడ్యూలు —

కృష్ణాడిస్ట్రిక్టు విజయవాడ సబు డి॥ ఏలూరు విజయవాడ గవర్నరుపేటలోని సత్యనారాయణపురం N. T S. నెం 10/200 కు సరి మెంటు నెం 9125 గ మునిసిపల్‌వార్డు నెం 9 బ్లాకు నెం 11 గ An extent of 427 Sq. yards of site and Building:- [తూ] మునిసిపల్ రోడ్డు [ద] కాదేపల్లి నరసింహమూర్తిగారి దొడ్డి స్థలం [ప] రంగారెడ్డిగారి దొడ్డి [ఉ] మున్సిపల్ రోడ్డు. యీ హద్దులమధ్య గ. గ. 427. సదరు స్థలముగాని దొడ్డి సహా. పరిష్కారపాట రూ. 1300/- లు.

—బొప్పన వెంకటసుబ్బారావుచౌదరి,
వాది అడ్వకేటు.

అహూజా హత్యానేరం

ఈ కేసు విచారణలో ప్రాధాన్యం వహించింది ఒకే ఒక విషయం. 1959 ఏప్రిలు 27 తేది సాయంకాలం అహూజా యిల్లు "జీవన జ్యోతి" లోని అతని పడక గదిలో యథార్థంగా జరిగిన దేమిటి? అనే విషయం మీదనే కేసంతా నడచింది. ప్రాసిక్యూషన, డిఫెన్సు వాదాలు దీనిమీదనే జరిగినవి.

కమాండరు నానావతి అహూజా పడక గదిలో ప్రవేశించి తాను తీసుకుపోయిన స్మిత్ రివాల్వరుతో మూడుగుండ్లు ప్రేల్చి అహూజాను హత్యచేశాడని, యిది బుద్ధిపూర్వకంగానే జరిగిందని ప్రాసిక్యూషన్ ఆరోపణ.

నానావతి అహూజాను బుద్ధిపూర్వకంగా కాల్చి చంపలేదు; నానావతి తీసుకొని పోయిన రివాల్వరును అహూజా లాగుకొనుటకు జరిగిన పెనుగులాటలో ప్రమాదవశాత్తు గుండ్లు ప్రేలి అహూజా మరణించాడని, అందువల్ల అతను ఏ నేరం చేయలేదని డిఫెన్సువాదం.

ఈ సంఘటనకు సంబంధించి ప్రత్యక్షంగా చూచిన సాక్షులెవ్వరూ లేరు. ఆ సమయంలో నానావతి, అహూజాలిద్దరు మరెవ్వరూ లేరు. ఈ సంఘటన యదార్థం వీరిరువురికే తెలిసే అవకాశం వున్నది. ఇందులో ఒకరు ముద్దాయి; మరొకరు విగతజీవి. అందువల్ల దీనిమీద సాక్ష్యాధారాన్నిబట్టే విచారణ సాగింది.

నానావతి సాక్ష్యం

ముద్దాయి కమాండరు కె. యం. నానావతి కోర్టులో యిచ్చిన సాక్ష్యం సారాంశం:-

నానావతి సిల్వియాను 1949 జులైలో వివాహమాడాడు. వారికి ముగ్గురు సంతానం. 9½, 3 సంవత్సరాల వయస్సుగల ఇద్దరు కుమారులు; 5½ సంవత్సరాల వయస్సుగల ఒక కుమార్తె వున్నారు. ఈ సంఘటన జరిగిన రోజు (1959 ఏప్రెల్ 27)వరకు వారి వైవాహిక జీవితం ఆనందదాయకంగా వుండినది. నానావతి సముద్రంమీదకు పోయినప్పుడంతా, ఎప్పుడెప్పుడు తిరిగివచ్చి భార్యను, బిడ్డలను కలుసుకుందామా అని ఎదురుచూచేవాడు. నానావతి సముద్రంనుండి 1959 ఏప్రిలు 18తేది తిరిగివచ్చాడు. తన తమ్ముడు తమ్ముని భార్యతోగూడా, తాను తన భార్య అహమ్మదునగరంపోయి మూడు రోజులు గడపి వచ్చారు. ఆ సమయంలో నానావతి భార్య ప్రవర్తన మామూలుగా వుండినది.

తర్వాత తన భార్య ప్రవర్తనలో మార్పు వున్నట్లు నానావతి గమనించాడు. ఆమెలో ప్రేమానురాగాలు సన్నగిలినట్లుగ్రహించాడు. కారణమేమని రెండుమూడుసార్లు ప్రశ్నించాడు. కాని ఆమె జవాబుచెప్పకుండా తొలగపోసింది.

ఈ హత్య జరిగే రోజువరకు తనభార్యను అనుమానించేదానికి అతనికి అవకాశం కలుగలేదు. ఆరోజు మధ్యాహ్నం భోజనానికి ముందు విశ్రాంతి గదిలో కూర్చొనివుండగా, కమాండరు నానావతి ప్రేమతో తనచేతిని తన భార్యమీద వేశాడు. కాని ఆమె విసుకుతో విసుకున్నట్లు కనుపించింది. ఈ విచిత్ర ప్రవర్తనకు కారణమేమని ప్రశ్నించాడు, ఆమె జవాబు చెప్పలేదు.

భోజనానంతరం, తనను యింకా ప్రేమిస్తున్నది లేనిది చెప్పుమని కమాండరు నానావతి తన భార్యను నిలదీసి అడిగాడు. ఆమె సమాధానం చెప్పలేదు. ఇతరులెవరినైనా ప్రేమిస్తున్నావా అని ప్రశ్నించాడు. దానికీ జవాబులేదు. కొంతకాలం క్రితం తాను పోగొట్టుకొన్న ఒక పార్టీకి తన భార్య పోలేదు. దానికి ఆమెచెప్పిన కారణం అంతకుముందే అహూజా సోదరి వింధు ఆహ్వానాన్ని అంగీకరించి వుండటమన్నది. ఈ విషయం నానావతి స్మృతిపథంలో మెదలుతుండడంవల్ల, నానావతి తన భార్యను "అహూజాను ప్రేమిస్తున్నావా?" అని ప్రశ్నించాడు. "అవును" అని ఆమె సమాధానం చెప్పింది.

తర్వాత నానావతి ఆమెను తన పట్ల విశ్వాసంతో వ్యవహరిస్తున్నావా అని అడిగాడు. "లేదు" అన్నట్లుగా ఆమె తలవూపింది. అతను నిశ్చేష్టుడై శాటు చెందాడు. అది నమ్మలేక పోయాడు. "నా భార్య అంటే నాకు మితిమీరిన విశ్వాసము. ఇప్పుడు జరిగినది నాకెంతో షాక్‌ని కల్గిస్తున్నది" అన్నాడు కమాండరు నానావతి.

పిమ్మట తాను పోయి "ఆ సంగతి



నానావతిభార్య సిల్వియా



హత్యానేరంలో ముద్దాయి
కమాండరు నానావతి



హత్యగావింపబడ్డ అహూజా

(అహూజా) తో యీ విషయం తేల్చుకొని వస్తాన"న్నాడు. కాని అతని భార్య అతని మీద చెయ్యివేసి పోవద్దని అడ్డుపెట్టింది; అతను (అహూజా) అతనిని (నానావతిని) కాల్చవచ్చని చెప్పింది. నానావతి దీనికంగీకరించలేదు. తనకు మార్గాంతరం లేదన్నాడు. అసలు ఎటూ తానే కాల్చుకోబోతున్నానన్నాడు.

తన భార్య విశ్వాసఘాతుకత్వాన్ని చూచిన తర్వాత, అహూజా వుద్దేశ్యమేమిటో తెలుసుకోవాలనే కుతూహలం నానావతికి కలిగింది. అహూజా నిన్ను పెండ్లిచేసుకొనుటకు సిద్ధంగా వున్నాడా అని నానావతి తన భార్యను ప్రశ్నించాడు. ఏదో గొణుగుకున్నదిగాని, దీనికి ఆమె సరైన సమాధానం చెప్పలేదు. పిల్లల కొరకైనా యిక అహూజాను చూడకుండా వుంటావా అని నానావతి మరలా ప్రశ్నించాడు. దానికి సమాధానం చెప్పకుండా తప్పించుకున్నది.

తన భార్యాపిల్లల్ని సినిమాహాలువద్దవదలి, తాను నౌకవద్దకుపోయి ఎట్లారివాల్వరుతీసుకున్నది మున్నగు వివరాలను వివరించాడు. అహూజా యింటివద్ద జరిగిన సంఘటనను వివరిస్తూ, నానావతి, అహూజాపడకగదిలో ప్రవేశించునప్పటికి అతను అద్దంముందు నిలబడి వున్నాడని, తాను సెరుగా అతనివద్దకుపోయి "నీవు నీచమైనకుందివి" అని తిట్టానని; అతను తనను చూచి జంకినట్లు కనుపించాడని చెప్పాడు. "నీవు సిల్వియాను పెండ్లి చేసుకొని, బిడ్డలను పోషించుకుంటావా?" అని నానావతి అహూజాను ప్రశ్నించాడు. అహూజాకు కోపం వచ్చి "నేను అనుభవించే ప్రతిస్త్రీని పెండ్లిచేసుకుంటానా?" అని అసహ్యంగా మాట్లాడి "ఇక్కడనుండి వెళ్ళిపో, లేకుంటే బయటకు గెంటవలసి వస్తుంది" అన్నాడు.

అహూజాకళ్లు ఎర్రబారడం నానావతి చూచాడు. ప్యాకెట్ (రివాల్వరును) నా ప్రక్కనవుంచి, "నిన్ను దిక్కరించడం తానుచూడు" అని నానావతి అహూజానన్నాడు. అహూజా ప్రక్కనున్న రివాల్వరు లాగుకోడానికి ప్రయత్నించాడు. అతను తీసుకోకుండా నిరోధించి, నానావతి తానే తీసుకున్నాడు. "అతను నాకు చాలా దగ్గరగా వుండి, అకస్మాత్తుగా నా చేతిని పట్టుకొని త్రిప్పాడు" అని నానావతి చెప్పాడు.

"రివాల్వరుకొరకు జరిగిన యీ పెనుగులాటలో రెండుగుండ్లుప్రేలినవి. మొదటిదెబ్బకు అహూజా నా చేయి పట్టుకొనే వున్నాడు. అకస్మాత్తుగా చేయివదలి క్రిందపడ్డాడు. తర్వాత నేను అచ్చటనుండి వచ్చేశా"నన్నాడు నానావతి.

తాను అహూజాను చంపడానికి పోలేదని అహూజా సిల్వియాను పెండ్లిచేసుకొని, పిల్లల పోషణభారం వహించుటద్వారా గౌరవనీయమైన మార్గం అనుసరిస్తాడేమో కనుగొనుటకు పోయానని; సిల్వియా తనను వదలిపోవాలనుకుంటే తాను ఆమెకు స్వేచ్ఛనిచ్చివుండే వాడినని, తన జీవితాన్ని అంతంగావించుకోవాలనే తలంపు తనకుండేదని నానావతి చెప్పాడు.

నానావతి యిలాగూడా అన్నాడు – అహూజా గౌరవనీయమైన మార్గం అనుసరించుటకు నిరాకరించి, తాను అతనికి దేహశుద్ధి చేసినపుడు, తన ఆత్మహత్య ప్రస్తావన రాదంటూ, ఆమె తనతోవుండుటకు సమ్మతిస్తే తనభార్యతో కాపురం చేయగలనన్నాడు. అహూజా మాయలో పడకముందు తన భార్య తనపట్ల ఎంతో అనురాగంతో వుండేదని, ఆమెను అతని పర్ణ పరిధానం బంధించిందనే విశ్వాసం తనకు పూర్తిగా కలిగిందనిగూడా నానావతిఅన్నాడు.

సిల్వియా సాక్ష్యం

28 సంవత్సరాల వయస్సుగల నానావతి సతి సిల్వియా, దీనంగా, విషణ్ణవదనంతో కోర్టులో సాక్ష్యం చెప్పింది.

డిఫెన్సు న్యాయవాది చేసిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, అహూజాతో పరిచయం ఏర్పడకముందు, తన దాంపత్యజీవితం పరిపూర్ణంగా, ఆనందంగా వుండినదని సిల్వియా చెప్పింది. అహూజాతో తన స్నేహితం, 1958 ప్రారంభంనుండి సన్నిహిత సంబంధంగా మారిందనిగూడా ఆమె చెప్పింది.

హత్యనాటి సంఘటనలనుగూర్చి తనభర్త నానావతి చెప్పిన విషయాలనే సిల్వియా గూడా చెప్పింది. "నేను, నాభర్త, మా పిల్లలు భోజనానికి ముందు గదిలో కూర్చొని వున్నాం. నాభర్త నన్ను తాకాడు. నేను తొలగిపోయాను. నువ్వంటే యిష్టంలేదుగనుక తొలగిపోయాను" అన్నది సిల్వియా. అతనంటే ఎందుకు యిష్టంలేదని ప్రశ్నిస్తే, ఆ సమయంలో తాను అహూజాను మోహించి వుండడమే కారణమని సమాధానమిచ్చింది.

తానంటే ఎందుకు యిష్టంలేదని తనభర్త తనను అడిగాడని, దానినిగూర్చి మాట్లాడదలచలేదని తాను జవాబిచ్చానని సిల్వియా చెప్పింది. "భోజనాంతరం నాభర్త నడుంకోడానికి పడకగదికిపోయాడు. నేను కూడా గదిలో కూర్చొనివున్నాను. కొంతసేపటికి నాభర్తవచ్చి 'దీనినిగూర్చి నీవుచెప్పాల ... నన్ను ప్రేమించడంలేదా?' అని ప్రశ్నించాడు" అని వివరించింది సిల్వియా.

కాని దానికి సిల్వియా సమాధానమివ్వలేదు. ఇతరులెవరినైనా ప్రేమిస్తున్నావా అని సిల్వియాను నానావతి అడిగాడు. "అవును" అన్నది. ఎవరిని ప్రేమించేది తెలుసుకోగోరాడు గాని ఆమె చెప్పలేదు. 'అహూజా?' అని ప్రశ్నించాడు నానావతి. "అవును" అన్నది సిల్వియా. 'నాపట్ల విశ్వాసంతో వుంటున్నావా?' అని ప్రశ్నించాడు ఆమె భర్త. "లేదు" అన్నది ఆమె.

తనను కాల్చుకుంటానని తనభర్త నానావతి చెప్పినదానిని ప్రస్తావించి సిల్వియా – "నాభర్త యీమాట అన్నతర్వాత నేను అతని చేయిపట్టుకొని కాంతపరచ ప్రయత్నించాను. 'నీవు ఎందుకు కాల్చుకుంటావు? ఇందులో నీవు విద్రోహివి!' అన్నాను" అని చెప్పింది.

కాంతించినతర్వాత నానావతి, అహూజా తనను (సిల్వియాను) వివాహమాడి పిల్లల విషయం చూచుకొనుటకు సమ్మతించాడా అని ప్రశ్నించాడు. దానికి ఆమె జవాబు చెప్పలేదు. ఏమని జవాబు చెప్పలేదని ప్రశ్నించగా "అహూజా నన్ను వివాహమాడుటను తొలగపోతున్నాడని అంగీకరించుటకు సిగ్గుపడి జవాబుచెప్పలేదు" అన్నది సిల్వియా.

—రెండవ 7వ పేజీ

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170 Thipperajuvari Street, Nellore.